


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 348, పేజీలు - 08

సోమవారం, మే 12, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఉగ్రవాదం అంతమే
# ఆపరేషన్ సిందూర్ లక్ష్యం

- లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ - ఎల్‌ఓసీలో భారత కాల్పులు, 35-40 మంది పాక్ సైనికులు మృతి
- ఐదుగురు భారత జవాన్ల వీరమరణం, అధికారుల నివాళి- వారి త్యాగాలను దేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని వెల్లడి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాపిష్టి పాక్ కు భారత సైన్యం సరైన బుద్ధి చెప్పింది. పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారం కోరుకున్న ప్రతి భారతీయుడికి కొత్త ఊపిరిని ఇచ్చింది. ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ ని ప్రారంభించింది. పాక్ సైన్యం చేస్తున్న దాడులను తిప్పి కొట్టడమే కాక.. దాయాదిపైనే బాంబుల వర్షం కురిపించింది. పదుల సంఖ్యలో సైన్యంతో పాటు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. తాజాగా ఆ దాడులకు సంబంధించిన పూర్తి వివరాలను భారత డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామన్నారు రాజీవ్ ఘాయ్. తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తేల్చి చెప్పారు. భారత సైన్యం ముందు నిలవలేక ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయన్నారు. పీవోకేలో 5, పాకిస్థాన్ లో 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు వెల్లడించారు.పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం తమకి అన్ని అధికారాలు ఇచ్చిందని.. దీంతో ఉగ్రవాదులకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఉగ్రవాదులకు సరైన రీతిలో జవాబు చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యమన్నారు త్రివిధ దళాతిపతులు. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించి తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. ఈ ఆపరేషన్ సిందూర్‌లో 1999 ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసీ 814 హైజాక్ ఘటన, 2019లో పుల్వామా దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులు హతమయ్యారన వెల్లడించారు. వీరిలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ లాంటి కరుడుగట్టిన ముష్కరులున్నారని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ వెల్లడించారు. అలాగే ఈ నెల 8, 9వ తేదీ రాత్రి భారత్‌పై ఎయిర్ స్ట్రైక్ కి పాకిస్థాన్ యత్నించింది. డ్రోన్లు, మానవరహిత విమానాలు మనవైపు దూసుకొచ్చాయి. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపె

2లో..

## పాకిస్తాన్‌లోని ప్రతి ఎయిర్‌బేస్ కేంద్రాన్ని
# టార్గెట్ చేసే సత్తా మాకుంది

- ఐఏఎఫ్ ఏయిర్ మార్షల్ ఏకే భారతి - ఆపరేషన్ సింధూర్ విజయవంతం అని స్పష్టం
- అన్ని లక్ష్యాలను ఛేదించామని వెల్లడి
- పాక్ విమానాలను సరిహద్దులకు ఆవలే కూల్చివేశామని స్పష్టీకరణ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్‌పై భారత వాయుసేన చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' నిర్దేశిత లక్ష్యాలన్నింటినీ విజయవంతంగా ఛేదించిందని, ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పైలట్లందరూ సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని ఎయిర్ మార్షల్ ఏకే భారతి ఆదివారం స్పష్టం చేశారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగా ఈ కచ్చితమైన దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. "మేము ప్రస్తుతం ఒక యుద్ధ వాతావరణంలో ఉన్నాం, పోరాటంలో నష్టాలు సహజం. అయినప్పటికీ, మేము మా లక్ష్యాలన్నింటినీ సాధించాం, మా పైలట్లందరూ క్షేమంగా తిరిగి వచ్చారు" అని భారతి ఒక మీడియా సమావేశంలో వివరించారు. కొన్ని పాకిస్థానీ విమానాలను కూల్చివేశామని, అయితే సాంకేతిక అంచనాలు కొనసాగుతున్నందున వాటి సంఖ్యను ఇప్పుడే వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. "పాకిస్థానీ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా నిరోధించాం, కాబట్టి మా వద్ద వాటి శకలాలు లేవు, కానీ దాడులు జరిగినట్లు మాకు కచ్చితంగా తెలుసు" అని ఆయన తెలిపారు.పాకిస్థాన్ వైమానిక స్థావరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు మరియు సైనిక మౌలిక సదుపాయాలపై వేగవంతమైన, సమన్వయంతో కూడిన, ప్రణాళికాబద్ధమైన దాడులు చేసిందని భారతి పేర్కొన్నారు. "ఎక్కడ దెబ్బకొడితే తీవ్ర నష్టం వాటిల్లుతుందో అక్కడే దాడి చేయాలని నిర్ణయించాం. చక్లాలా, రఫీక్, రహీమ్ యార్ ఖాన్ వైమానిక స్థావరాలపై, ఆ తర్వాత సర్గోధా, భులారి, జాకోబాబాద్‌లపై దాడులు చేశాం. ఈ స్థావరాలు, అంతకు మించిన వ్యవస్థలను లక్ష్యంగా చేసుకునే సామర్థ్యం మాకుంది" అని ఆయన స్పష్టం చేశారు, పౌర నష్టాన్ని నివారించడానికి ఈ ప్రతిస్పందన కచ్చితంగా సైనికపరమైనదని నొక్కి చెప్పారు. పాకిస్థాన్ తన డ్రోన్ ఆపరేషన్ల సమయంలో లాహోర్ నుంచి పౌర, అంతర్జాతీయ విమానాలు టేకాఫ్ అవ్వడానికి అనుమతించడం నిర్లక్ష్యపూరితమైన చర్య అని, దీనివల్ల భారత్ అత్యంత జాగ్రత్తగా దాడులు చేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రాణనష్టం కలిగించడం తమ లక్ష్యం కాదని, స్పష్టమైన సందేశం పంపడమే తమ ఉద్దేశమని ఏకే భారతి అన్నారు. "మా పని లక్ష్యాన్ని ఛేదించడమే తప్ప, మృతదేహాలను లెక్కించడం కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్ది గంటల్లోనే పాకిస్థాన్ దానిని ఉల్లంఘించిందని, దీంతో భారత్ హాట్‌లైన్ ద్వారా తాజా హెచ్చరిక జారీ చేసి, తమ బలగాలను అత్యంత అప్రమత్తంగా ఉంచిందని భారతి తెలిపారు. పాక్ ఇంకేమాత్రం రెచ్చగొట్టినా పూర్తిస్థాయిలో ప్రతిస్పందిస్తాం" అని భారతి పునరుద్ఘాటించారు.

## పీవోకే అప్పగించడం తప్ప
# మరో మార్గం లేదు

- తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదన్న మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) విషయంలో భారత వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కుండబద్దలు కొట్టారు. పీవోకేను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన సోమవారం ఢిల్లీలో స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో చర్చలు జరగనున్న తరుణంలో, ఒకరోజు ముందే ఈ అంశంపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండబోదని ప్రపంచానికి తేల్చిచెప్పారు. కశ్మీర్ విషయంలో భారత్ దృఢంగా ఉందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన

2లో..

# కర్రెగుట్ట ప్రశాంతం

- ఆపరేషన్ కగార్ ఆగిపోయిందా.? ఆపాల్సి వచ్చిందా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ చేపట్టింది కేంద్ర ప్రభుత్వం. కర్రెగుట్టల్లో మూడు వారాల పాటు తుపాకుల మోత మోగాయి. కానీ ఉన్నట్టుండి ఒక్కసారిగా భద్రతా బలగాలు వెనక్కి వెళ్లిపోయాయి. 20 రోజులపాటు బాంబుల మోత, కాల్పుల శబ్ధాలతో దద్దరిల్లిన కర్రెగుట్టల ప్రాంతం ఇప్పుడు ప్రశాంతంగా మారిపోయింది. చుట్టుపక్కల గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. ఇంతకీ ఆపరేషన్ కగార్ ఆగిపోయిందా లేక ఆపాల్సి వచ్చిందా? వీలైతే తుపాకీని వీడి జనజీవన స్రవంతిలో కలవండి. లేదంటే తుపాకీకి బలవ్వండి అంటూ ఆపరేషన్ కగార్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా మావోయిస్టులను ఏరివేసింది. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న దండకారణ్యాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. మావోయిస్టుల అడ్డా అయిన కర్రెగుట్టలను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. కర్రెగుట్టల్లో 20 రోజుల పాటు కాల్పుల మోతలే వినిపించాయి. కానీ ఉన్నట్టుండి ఒక్కసారిగా తుపాకుల శబ్దం ఆగిపోయింది.

2లో..

## రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది

- పౌరులకు హాని కలిగించలేదన్న రాజ్ నాథ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత సాయుధ బలగాలు కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్ర స్థావరాలపైనే కాకుండా, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలోని కీలక సైనిక స్థావరాలపై కూడా దాడులు చేసి తమ పోరాట పటిమను చూపాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన ప్రకటన

2లో..

## ఢిల్లీ తెలంగాణ భవన్‌కు
# తెలుగు విద్యార్థులు

2లో..

- ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అతికష్టంగా స్వస్థలాలకు



# వీర జవానుకు కన్నీటి వీడ్కోలు

- అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలు
- మురళీ నాయక్‌కు భౌతిక కాయాన్ని సందర్శించిన పవన్, లోకేశ్
- మురళి కుటుంబానికి అండగా ఉంటామన్న మంత్రి
- 5 ఎకరాల పొలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. 50 లక్షలు
- మురళి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్న మంత్రి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** భారత్ – పాక్ యుద్ధంలో తెలుగుబిడ్డ వీరమరణం పొందారు మురళీ నాయక్. ఆయన స్వగ్రామమైన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లి తాండాలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలను నిర్వహించారు. మురళీనాయక్

2లో..

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ తన నివాసంలో ఫలితాలు విడుదల చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం తెలంగాణ ప్రభుత్వం ఎప్ సెట్ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇక విద్యార్థులు ఎప్ సెట్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. తెలంగాణ ఎప్‌సెట్ పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో, మే 2, 3, 4 తేదీల్లో జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ఎంట్రాన్స్ పరీక్షను నిర్వహించారు. మే 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో ఎప్‌సెట్ పరీక్షలు జరిగాయి. సుమారు 3 లక్షల మంది విద్యార్థులు

2లో..

# సీఎం రేవంత్ పెద్ద శాడిస్ట్

- తుగ్లక్ పాలన కొనసాగిస్తున్నారు
- బీజేపీ ఎంపీ ఈటల సంచలన కామెంట్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఈ ప్రభుత్వానికి తల తోక లేనిదని ఎక్కువ రోజులు రేవంత్ సర్కార్ కొనసాగదని సంచలన కామెంట్స్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని పూజిత అపార్ట్‌మెంట్ నివాసులకు

2లో..

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

- ఎవరికి ఏ పదవి అంటే ?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియకు ప్రభుత్వం వేగం పందించింది. ఇందులో భాగంగా పలు ముఖ్యమైన కార్పొరేషన్లు, కమిషన్లకు కొత్త ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని సామాజిక వర్గాలు, కూటమి పార్టీలకు ప్రాధాన్యం కల్పిస్తూ ఈ నియామకాలు జరగడం గమనార్హం.

### - ప్రెస్ అకాడమీ, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్‌కి కొత్త నాయకత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా అమరావతి జేఏసీకి చెందిన ఆలపాటి సురేష్ నియమితులయ్యారు. అలానే అదే జేఏసీకి చెందిన రాయపాటి శైలజను మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ నియామకం అయ్యారు.

### - ఆప్కాబ్, డీసీసీబీలకు ఛైర్మన్ల నియామకం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్)తో పాటు పలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (డీసీసీబీ)కి ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహిళల సహకార ఆర్థిక

2లో..

# ఆ నోటీసులతో సంబంధం లేదు

- ఈటల వ్యాఖ్యలపై
హైడ్రా కమీషనర్ రంగనాథ్ క్లారిటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తీవ్ర విమర్శలు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని పూజిత అపార్ట్‌మెంట్ నివాసితులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హైడ్రా) నోటీసులు జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం 'తలా తోక లేనిది' అని ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు కొనసాగదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి 'తుగ్లక్' లా వ్యవహరిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందిస్తూ ఆ నోటీసులకు హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాచుపల్లి

2లో..

ప్రజాప్రశ్న



# ఉగ్రవాదం అంతమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం

బలమైన దాడులు నిర్వహించాం. తమ ఫైటర్ జెట్ లతో పాకిస్థాన్ లో ఉన్న లక్ష్యాలను ఛేదించాం. లక్ష్యాల సాధనలో భారత్‌వైపు ఎలాంటి నష్టం లేకుండా దాడులు చేశాం. భారత్‌వైపు వచ్చిన ప్రతి డ్రోన్‌ను నిర్వీర్యం చేశామన్నారు భారత సైన్యాధికారులు.లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశాం. డ్రోన్ల దాడుల సమయంలో పాకిస్థాన్ పౌరవిమానాలనూ ఆకాశంలోకి అనుమతించింది. పరిస్థితి గమనిస్తూ కచ్చితమైన లక్ష్యాలతో పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నామన్నారు. పాక్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు త్రివిధ దళాధిపతులు. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చామన్నారు. అయినా కొన్ని గంటల్లోనే పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మళ్లీ డ్రోన్ దాడులు చేసిందని పేర్కొన్నారు. ఇదే పరిస్థితి ఇవాళ కూడా కొనసాగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు.

# రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది

చేశారు. లక్నోలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. "ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ దృఢ సంకల్పానికి, మన సాయుధ బలగాల అపార శక్తిసామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' నిలువెత్తు నిదర్శనం. ఉరి దాడుల అనంతరం సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా ఉగ్రదాడి తర్వాత వైమానిక దాడుల మాదిరిగానే, పహల్గామ్ ఘటన అనంతరం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమని ప్రపంచానికి స్పష్టం చేశాం" అని రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని, సాధారణ పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన వివరించారు. అయితే, పాకిస్థాన్ దీనికి భిన్నంగా వ్యవహరించిందని, మతపరమైన ప్రదేశాలతో సహా భారతీయ పౌర ప్రాంతాలపై దాడులకు తెగబడిందని ఆయన ఆరోపించారు. "ఇటువంటి దుశ్చర్యలకు ప్రతిగా మన సాయుధ బలగాలు అద్భుతమైన ధైర్యసాహసాలు, వ్యూహాత్మక సంయమనం ప్రదర్శించాయి. శత్రువులకు గట్టి గుణపాఠం చెబుతూ, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండితో సహా పలు పాకిస్థానీ సైనిక స్థావరాలపై దాడులు చేసి దీటుగా స్పందించాయి" అని ఆయన గర్వంగా ప్రకటించారు. ఈ చర్యలతో సరిహద్దులకు ఆవల ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు లేవనే బలమైన, స్పష్టమైన సందేశాన్ని భారత్ పంపిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నవభారతం సరిహద్దులకు ఇరువైపులా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని, ఉగ్రవాదంపై పోరులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు.

# ఢిల్లీ తెలంగాణ భవన్‌కు తెలుగు విద్యార్థులు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సరిహద్దు రాష్ట్రాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో, తెలంగాణకు చెందిన విద్యార్థులు, ఇతర పౌరులు పెద్ద సంఖ్యలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు తరలివస్తున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తూ, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోంది. ఆదివారం నాటికి దాదాపు 86 మంది తెలంగాణ వాసులు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారని అధికారులు వెల్లడించారు. వీరిలో ఇప్పటికే 26 మందిని వారి వారి స్వస్థలాలకు సురక్షితంగా పంపించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి కూడా అవసరమైన వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఈ సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరో 100 మంది వరకు తెలంగాణ వాసులు భవన్‌కు చేరుకునే అవకాశం ఉందని, వారికి కూడా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. వసతి, భోజనం, వైద్య సేవలు, వారి స్వస్థలాలకు రవాణా వంటి అంశాలపై ఆయన ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ భవన్‌కు చేరుకుంటున్న వారికి, స్వరాష్ట్రానికి తిరిగి వెళ్లాలనుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.ఇంతకుముందే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణకు చెందిన పౌరులకు సంపూర్ణ సహాయం అందించడమే ఈ కంట్రోల్ రూమ్ లక్ష్యమని పేర్కొంది. ఇక్కడకు వచ్చే వారికి ఉచిత భోజనం, వసతితో పాటు వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేసి, వారి ప్రయాణాలకు అవసరమైన తోడ్పాటు అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. జమ్మూ, పంజాబ్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న అనేక మంది విద్యార్థులు ఇప్పటికే తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. వారికి అన్ని విధాలా సహాయం అందించి, హైదరాబాద్‌కు సురక్షితంగా ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. సరిహద్దు రాష్ట్రాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులకు సకాలంలో సహాయం, సమాచారం, మద్దతు అందించేందుకే ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. అవసరమైన వారు తక్షణ సహాయం కోసం కింద సూచించిన నంబర్లలో సంప్రదించాలని రెసిడెంట్ కమిషనర్ కోరారు.

**సహాయం కోసం సంప్రదించాల్సిన నంబర్లు:**

- ల్యాండ్‌లైన్: 011-23380556
- వందన (రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ, లైజన్ హెడ్): 9871999044
- హైదర్ అలీ నఖ్వీ (రెసిడెంట్ కమిషనర్ పర్సనల్ అసిస్టెంట్): 9971387500
- జి. రక్షిత్ నాయక్ (లైజన్ ఆఫీసర్): 9643723157
- సీహెచ్. చక్రవర్తి (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్): 9949351270

# కర్రెగుట్ట ప్రశాంతం

కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి మళ్లాయి. హెలికాప్టర్లు, బాంబుల మోత ఆగింది. సీఆర్పీఎఫ్ తో పాటు కోబ్రాకు చెందిన 5 వేల మంది క్యాంపులకు వెళ్లిపోయారు. బలగాలు వెనుతిరిగి వెళ్ళిపోవడంతో కర్రెగుట్టల్లో ఉద్రిక్తత సద్దుమణిగింది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామాల్లో 20 రోజుల తర్వాత ప్రశాంత వాతావరణం నెలకొంది. వెంకటాపురం, వాజేడు మండలాల ప్రజల్లో టెన్షన్ తగ్గింది.ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ వైపు కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఎస్‌టీఎఫ్, డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్ కూంబింగ్‌లో పాల్గొన్నాయి. తెలంగాణ వైపు మాత్రం కగార్ ఆపరేషన్‌ను నిలిపివేశాయి భద్రతా బలగాలు. ఈ ఆపరేషన్‌ను పూర్తిగా నిలిపివేశారా? లేక తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చారా అనే దానిపై క్లారిటీ లేదు.

ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా కేంద్ర బలగాలను సరిహద్దులకు తరలించడంతో కగార్ ఆపరేషన్ ఆగిందా లేక టార్గెట్ పూర్తైందా అనేదానిపైనా అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఆపరేషన్ కగార్‌లో భాగంగా మే 6వ తేదీన కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. 22 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కానీ మృతుల వివరాలను అధికారులు వెల్లడించలేదు. మృతుల్లో కీలక నేతలు ఎవరైనా ఉన్నారా అనే వివరాలను ఇప్పటికీ బయటకు చెప్పలేదు. కర్రెగుట్టల ఆపరేషన్‌లో పోలీసులు ఎందుకు గోప్యత పాటిస్తున్నారు. ఈ ఆపరేషన్ ప్రస్తుత స్టేటస్ ఏంటనే దానిపై క్లారిటీ లేదు. ఆపరేషన్ కగార్‌ను తెలంగాణలో అధికార కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకించాయి. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను ఇబ్బంది పెడుతున్నారు. వెంటనే నిలిపివేయాలని ఆ రెండు పార్టీలు కోరాయి. కానీ మావోయిస్టుల విషయంలో జాలి చూపించే ప్రసక్తే లేదని బీజేపీ వాదించింది. మరి సడెన్‌గా బలగాలు ఎందుకు వెనక్కి తగ్గాయో తెలియడం లేదు.

# ఆ నోటీసులతో సంబంధం లేదు

ఎమ్మార్వో జారీ చేసిన నోటీసులకు హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ విషయం గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్‌తో మాట్లాడి ఎమ్మార్వోని వివరణ కోరాలని కోరినట్టు తెలిపారు. ప్రతి నోటీసును, ప్రతి కూల్చివేతను హైడ్రాకు ఆపాదించి ప్రజలను ఆందోళనకు గురి చేయడం సబబు కాదన్నారు. పెద్ద భూ కబ్జాదారులపై హైడ్రా కఠినంగా ఉంటుందని సామాన్యులకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. కలెక్టర్‌కు తెలియకుండానే ఎమ్మార్వో నోటీసులు ఇచ్చారని ఒకవైపు ఈటెల రాజేందర్ చెబుతూనే, నిబద్ధతతో పనిచేస్తున్న హైడ్రాను దోషిగా నిలబెట్టే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ఈటెల రాజేందర్ మాటలు ప్రజలను తప్పుదోవ పట్టించేవిగానూ, అయోమయానికి గురిచేసేవిగానూ ఉన్నాయని ఆయన విమర్శించారు. హైడ్రా పనితీరుపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉన్న తరుణంలో, ఈటెల రాజేందర్ వంటి వారు హైడ్రాపై ఆరోపణలు చేయడం సబబు కాదని ఆయన అన్నారు. సచివాలయంలో ఈటెల రాజేందర్‌ను కలిసినప్పుడు కూడా హైడ్రా కార్యకలాపాలపై చర్చ వచ్చినపుడు స్పష్టంగా వివరించానని ఆయన తెలిపారు. జూలై 2024 కంటే ముందు నిర్మించిన నివాసాల జోలికి హైడ్రా వెళ్లదని, అనుమతులు తీసుకున్న వాణిజ్య సముదాయాలను కూడా తొలగించదని ఆయన స్పష్టం చేశారు. పేదలు, సామాన్యులను హైడ్రా ఎప్పుడూ ఇబ్బంది పెట్టదని ఆయన అన్నారు. హైడ్రా పనితీరుపై ప్రజలు ఎంతో స్పష్టతతో ఉన్నారని, అనవసరమైన ఆరోపణలు చేసి ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని హైడ్రా కమిషనర్ కోరారు. ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతున్నాయి.

# పీవోకే అప్పగించడం తప్ప మరో మార్గం లేదు

పునరుద్ఘాటించారు.

### త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ, ఆపరేషన్ సిందూర్ కొనసాగింపు

పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిస్పందించాలని ప్రధాని మోదీ త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. "పాకిస్థాన్ ఒక్క తూటా పేలిస్తే, మీరు క్షిపణితో సమాధానం చెప్పండి" అంటూ సాయుధ బలగాలకు ఆయన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, పాక్ దుందుడుకు చర్యలకు పాల్పడితే భారత్ దాడులు చేయడం ఖాయమని ప్రధాని హెచ్చరించారు.సోమవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన, లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) సహా త్రివిధ దళాధిపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పీవోకే విషయంలో అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం పంపడంతో పాటు, పాకిస్థాన్‌కు గట్టిగా బదులివ్వాలని సైనిక దళాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

### మధ్యవర్తిత్వంపై పరోక్ష వ్యాఖ్యలు

గతంలో పీవోకే విషయంలో అవసరమైతే మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని, అది తమ అంతర్గత వ్యవహారమని, దానిని పాకిస్థాన్ తమకు అప్పగించాల్సిందేనని ప్రధాని మోదీ తాజా వ్యాఖ్యలతో పరోక్షంగా స్పష్టం చేశారు. దీంతో ఈ వివాదంలో మూడో పక్షం జోక్యానికి ఆస్కారం లేదనే సంకేతాలను భారత్ పంపినట్లయింది. గతంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగి, కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ దాన్ని ఉల్లంఘించిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌ను పూర్తిగా విశ్వసించలేమని, అందుకే 'ఆపరేషన్ సిందూర్' వంటి చర్యలు కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందని భారత ఆర్మీ వర్గాలు గతంలోనే సూచించాయి. ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రధాని మోదీ వ్యాఖ్యలు పాకిస్థాన్‌కు స్పష్టమైన హెచ్చరికగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# వీర జవానుకు కన్నీటి వీడ్కోలు

పార్థివ దేహానికి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మంత్రి లోకేష్ ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతే కాకుండా అంతిమ వీడ్కోలు యాత్రలో సైతం అమర జవాన్ శవపేటికను స్వయంగా తన భుజాలపై మోశారు. మురళీ నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా నిలుస్తాయని హామీ ఇచ్చారు. పాకిస్థాన్‌తో జరిగిన ఎదురుకాల్పుల్లో మురళీనాయక్ చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించడం అత్యంత బాధాకరమని అన్నారు. సరిహద్దుల్లో మన సైనికులు అహర్నిశలు పోరాడుతున్నందునే దేశ ప్రజలంతా సురక్షితంగా ఉండగలుగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. చనిపోతే భారత జెండా కప్పుకుని చనిపోతా ఆయన వ్యాఖ్యానించేవారని మంత్రి గుర్తుచేసుకున్నారు.ఇక మురళీనాయక్ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు మంత్రి లోకేశ్ ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లతో చర్చించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు వారి కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఇల్లు నిర్మించుకోవడానికి 300 గజాల ఇంటి స్థలం కేటాయించనున్నట్లు వెల్లడించారు. మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. మరోవైపు మురళీనాయక్ అంత్యక్రియలు వారి సొంత భూమిలోనే నిర్వహిస్తున్నందున, అక్కడే ఆయన జ్ఞాపకార్థం ఒక మెమోరియల్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు అలానే జిల్లా కేంద్రంలో మురళీనాయక్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కళ్లితండా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు, గ్రామానికి 'మురళీనాయక్ తండా'గా పేరు మార్చనున్నట్లు మంత్రి లోకేశ్ ప్రకటించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ సైనికుల కుటుంబాలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మురళీ నాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తీవ్ర భావోద్వేగంతో ఉన్న మురళీ నాయక్ కుటుంబాన్ని పవన్ ఓదార్చారు. వాళ్లకు ధైర్యం చెబుతూ పవన్ కూడా కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడి వారిని కలిచివేసింది.మురళీ నాయక్ కుటుంబానికి 5 ఎకరాల భూమి, రూ. 50 లక్షల సాయం, 300 గజాల స్థలం, ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అంతేకాక వ్యక్తిగతంగా జవాన్ కుటుంబానికి రూ. 25 లక్షలు సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, కందికుంట ప్రసాద్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి తదితరులు జవాను భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

ఈ ఎప్‌సెట్ పరీక్షలకు హాజరు అయినట్లు సమాచారం. ఇంజినీరింగ్ విభాగంలో ఏపీలోని మన్యం జిల్లా పార్వతీ పురానికి చెందిన పల్లా భరత్ చంద్ర 150.058 మార్కులతో రాష్ట్ర టాపర్ గా నిలిచాడు. ఆదివాసీల జిల్లా నుంచి వచ్చిన విద్యార్థి తెలంగాణ టాపర్ గా నిలవడంతో అతనికి ప్రశంసలు దక్కుతున్నాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగం పల్లికి చెందిన ఉడగండ్ల రామ చరణ్ రెడ్డి 148.284 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. ఏపీలోని విజయనగరం జిల్లాకు చెందిన పమ్మిన హేమ సాయి సూర్య కార్తిక్ 147.085 మార్కులతో మూడో ర్యాంకు సాధించాడు. హైదరాబాద్ నాచారంకు చెందిన లక్ష్మీ భార్గవ్ మెండే నాలుగో ర్యాంకు, శేరిలింగంపల్లికి చెందిన మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ ఐదో ర్యాంకు సాధించాడు. ఇక అగ్రికల్చర్ విభాగంలో మేడ్చల్ కు చెందిన సాకేత్ రెడ్డి పెద్దక్కగారి 141.688 మార్కులతో తొలి స్థానం సాధించాడు. కరీంనగర్ లోని వావిళ్ల రామ్ రెడ్డి నగర్ కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్యా 140.477 మార్కులతో రెండో ర్యాంక్ సాధించాడు. వరంగల్ కు చెందిన చంద్ర అక్షిత్ మూడో ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన పెద్దింటి రచ్చల సాయినంద్ కు నాలుగో ర్యాంకు వచ్చింది. మాదాపూర్ కు చెందిన బ్రాహ్మణి రెండ్లకు ఐదో ర్యాంకు వచ్చింది.

# సీఎం రేవంత్ పెద్ద శాడిస్ట్

హైడ్రా నోటీసులు జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన బాధితులకు భరోసా కల్పించేందుకు అక్కడికి చేరుకుని మాట్లాడారు. అపార్ట్‌మెంట్‌ను కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడంపై ఆయన తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. 'ఇది తుగ్లక్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ పెద్ద ఒక శాడిస్ట్, సైకో ప్రజల జోలికి వస్తే ఖబర్దార్' అంటూ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలను ఏడిపించడంలోనే సీఎం రేవంత్ ఆనందం పొందుతున్నారని ఫైరయ్యారు. రాష్ట్రంలో ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఉన్నప్పటికీ.. గ్రౌండ్ రియాలిటీని తెలుసుకోకుండా సీఎం వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి వెనక ఏం జరుగుతుంతో తెలియటం లేదని ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు. వ్యవస్థను సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజల జీవితాలతో ఆడుకునేవారు ఎవరూ బాగుపడరని ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డిని శపించారు. కూల్చివేతలపై ఎమ్మార్వో నోటీసులు జారీ చేస్తే కలెక్టర్ తనకు తెలియదని చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజలు అన్ని అనుమతులతో ఇళ్లు నిర్మించుకుంటే అనుమతులు ఇచ్చేటప్పుడు అధికారుల బుద్ధి, జ్ఞానం ఏమైందని నిలదీశారు. ప్రభుత్వం ప్రజల ఇళ్లను కూల్చివేయగలదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రజలు పగ, కసితో ఎదురుచూస్తున్నారని ఆయన హెచ్చరించారు. కాగా, గతంలో కూడా ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 'రేవంత్ రెడ్డి ఒక జోకర్ ఆయనకు పరిపాలన చేతకాదు' అని ఆయన తీవ్ర విమర్శలు చేసారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అనుభవం లేదని వారు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళుతోందని విమర్శించారు. ఇదిలా ఉండగానే తాజాగా ఈటల రాజేందర్ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి.

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

కార్పొరేషన్: పీతల సుజాత (భీమవరం, టీడీపీ) ఏపీఎన్ఆర్టీ సొసైటీ: రవి వేమూరు (తెనాలి, టీడీపీ) ఏపీఎస్ఎస్డీసీ : బురుగుపల్లి శేషారావు (నిడదవోలు, టీడీపీ) ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు: డా. జెడ్. శివప్రసాద్ (నెల్లూరు సిటీ, టీడీపీ) ఏపీఈడబ్ల్యూఐడీసీ: ఎస్. రాజశేఖర్ (కుప్పం, టీడీపీ) టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య: ఆకాసపు స్వామి (తాడేపల్లిగూడెం, టీడీపీ) గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్: సుగుణమ్మ (తిరుపతి, టీడీపీ) కార్మిక సంక్షేమ బోర్డు: వెంకట శివుడు యాదవ్ (గుంతకల్, టీడీపీ) భవన నిర్మాణ కార్మికుల బోర్డు: వలవల బాబ్జీ (తాడేపల్లిగూడెం, టీడీపీ) తుడా: దివాకర్ రెడ్డి (తిరుపతి, టీడీపీ) ఈయుడీఏ: వాణి వెంకట శివ ప్రసాద్ పెన్నుబోయిన (ఏలూరు, టీడీపీ) మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య: పెదిరాజు కొల్లు (నరసాపురం, టీడీపీ) కుమ్మరి శాలివాహన సంక్షేమ కార్పొరేషన్: పేరేపి ఈశ్వర్ (విజయవాడ తూర్పు, టీడీపీ) వడ్డెర సంక్షేమ కార్పొరేషన్: మల్లెల ఈశ్వరరావు (గుంటూరు పశ్చిమ, టీడీపీ) అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్: మాలేపాటి సుబ్బానాయుడు (కావలి, టీడీపీ)

**మిత్రపక్షాలకు :** ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యమైన జనసేన మరియు భాజపా పార్టీలకు కూడా పలు పదవులు కేటాయించారు. హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్: పసుపులేటి హరిప్రసాద్ (తిరుపతి, జనసేన) ఏపీఎస్ఐడీసీ: లీలాకృష్ణ (మండపేట, జనసేన) లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ: రియాజ్ (ఒంగోలు, జనసేన) షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్: సోల్ల బోజ్జి రెడ్డి (రంపచోడవరం, బీజేపీ)

# మత్స్యకారుల కష్టాలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ విఫలం

**- సీపీఎం కార్యదర్శి జాన్‌వెస్లీ**



ఇబ్రహీంపట్నం : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్స్యకారుల సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ చేపల పెంపక కేంద్రాన్ని సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలోని వృత్తిదారుల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడలోగల చేపల పెంపకం కేంద్రం సుమారు 60 ఏండ్ల క్రితం నిర్మించినప్పటికీ దానిని పట్టించుకోవటంలో విఫలమైన కాంగ్రెస్ నేడు పూర్తిగా కూల్చివేయటం దారుణమని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 32 చేపల పెంపక కేంద్రాలను పూర్తిగా నిరూపయోగంగా ఉంచటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని చేపల పెంపక కేంద్రాలను శిథిలావస్థలో ఉంచి ఆంధ్రా నుంచి ఎగుమతి చేసుకోవటం కాంగ్రెస్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుందని విమర్శించారు. మత్స్యకారులు తమ సొసైటీల ద్వారా చేపపిల్లలు పెంచుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. చేపల పెంపకానికి సంబంధించిన డబ్బులను నేరుగా సొసైటీల ఖాతాల్లో జమచేయాలని కోరారు.ఈనెల 15న మత్స్యకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త ధర్నాకు సీపీఎం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, జగన్, మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, నాయకులు గోరెంకల నర్సింహ, చెనమోని శంకర్, సీపీఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, మత్స్యకారుల సంఘంనాయకులు యాదయ్య, నర్సింహం, వెంకటేష్, బిక్షపతి, రాఘవేందర్‌తదితరులు పాల్గొన్నారు.

# 'దోస్త్ మేరా దోస్త్' అంటూ 22 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు



బజార్ హత్నూర్: పదవ తరగతి పూర్తి చేసుకుని 22 సంవత్సరాలు గడిచిన తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక దగ్గర కలుసుకోవడం ఆనందంగా ఉందని బజార్ హత్నూర్ ఉన్నత పాఠశాలలో చదివిన 2003- 2004 పూర్వ విద్యార్థులు అన్నారు.

ఆదివారం స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గెట్ టు గెదర్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, టి నారాయణను శాలువలతో సత్కరించి, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతి గదిలో జరిగిన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానంలో ఉంచాలన్నదే ఉపాధ్యాయుల ఉద్దేశమని అ న్నారు. అయితే అప్పటి విద్యార్థులకు నేటి విద్యార్థులకు ఎంతో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. టెక్నాలజీ వ్యవస్థ పెరగడంతో కొంతమంది విద్యార్థులు చెడు వైపు ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థులను అభినందించి మాట్లాడారు.

# ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారంభోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు

**- కలెక్టర్ బాదావత్ సంతోష్**



అచ్చంపేట : నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం కలిసితో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఉన్న పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు చేయూతనందించడం కోసం ఉద్దేశించిందని పేర్కొన్నారు. బోరు బావి తవ్వించడం ద్వారా నీటి సదుపాయం కల్పించడం, సౌర విద్యుత్ ద్వారా పంపుసెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడం, రైతుల భూముల్లో పండ్ల తోటలు పెంచడం ద్వారా వారికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు వివరించారు.ఈనెల 18న ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకానికి సంబంధించిన పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు . భూగర్భ జల అధికారులు సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్విస్తున్నామని వెల్లడించారు. వెంటనే సౌర విద్యుత్ ద్వారా బోరుబావులకు పంపు సెట్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతులకు అవసరమైన పండ్ల తోట మొక్కలను సిద్ధం చేస్తున్నామని వివరించారు.కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, గ్రౌండ్ వాటర్ ఏడీ దివ్య జ్యోతి, డీటీడీవో ఫిరంగి, డీపీవో మోహన్ రావు , జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, ఐటీడీఏ అధికారి జాఫర్, అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్అండ్ బీ డీఈ జలంధర్,అమ్రాబాద్ తహసీల్దార్ శైలేంద్ర , ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోజ్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే..

## ప్రతి రోజూ వాడేస్తారు..!



రోజ్ వాటర్‌లో ఎన్నో ఔషద గుణాలు నిండివున్నాయి.. అందుకే దీనిని ఎక్కువగా చర్మ సంరక్షణకు ఉపయోగిస్తారు. కానీ, మీకు తెలుసా.. ఈ రోజ్ వాటర్ తాగితే కూడా అనేక అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. రోజు మనం రోజ్ వాటర్ తాగితే, శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో వివరంగా తెలుసుకుందాం.. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ

రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. రోజ్ వాటర్ లో



ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.

ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు





రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా

శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని

రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో

సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..! ఆరోగ్యాన్ని కాపాడండి..!



ఆరోగ్యానికి బాదం పప్పు కాలిఫోర్నియా బాదం పప్పు పెట్టెతో ఈ రుచికరమైన నట్స్ అవసర మైన పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి ఆరోగ్యకరమైన మార్గంగా ఉంటాయి.

### పోషకాలతో నిండిన బాదం

15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉండే కాలిఫోర్నియా బాదంలో సమృద్ధిగా విటమిన్ %జు%, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ సహజ వనరులు ఉంటాయి. నట్స్ రాజుగా పిలువబడే బాదం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు నిర్వహణకు కూడా సహాయపడుతుంది. అంతే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదం ఆరోగ్యకరమైన జీవన విధానంలో సరళమైన, శక్తివంతమైన సాధనంగా నిలుస్తుంది.

### బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ తన దినచర్యలో బాదం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ తెలిపారు. నాకు ప్రేమను చూపించడం అంటే నా ప్రియమైన వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం. నా కుటుంబం నేను కాలిఫోర్నియా బాదం వంటి సహజమైన ఆహారాలతో సమృద్ధిగా సమతుల్య ఆహారం తీసుకుంటాము. ఈ పోషక దట్టమైన నట్స్ చిన్నప్పటి నుండి నా ఆహారంలో ఒక భాగం. నా కుమార్తె కూడా వాటి నుండి ప్రయోజనం పొందేలా చూసుకుంటాను.

### మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్

మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమాద్దార్ వాటి పోషక విలువను నొక్కి చెప్పారు. నేను ఎల్లప్పుడూ బాదం వంటి సహజమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చాలని భావిస్తాను. అవి డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ వంటివి జీవితంలో వ్యాధులను నిర్వహించడానికి సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల రక్తంలో చక్కెర ప్రభావాన్ని బాదం తగ్గిస్తుందని, అదేవిధంగా ఇన్సులిన్ స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

### ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా

ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా కూడా బాదంను రోజువారీ చిరుతిండిగా సమర్థిస్తున్నారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్నాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచి కండరాల నిర్వహణకు అవసరమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. ఇవి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఖచ్చితమైన చిరుతిండిగా తీసుకుంటే మంచిది.

### న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్

న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వాటి బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. బాదం ఆరోగ్యానికి గొప్ప బహుమతి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, బరువు నిర్వహణను, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆహారం మన మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది కాబట్టి.. నేను ఎల్లప్పుడూ బాదంను సమతుల్య భోజన ప్రణాళికలో చేర్చాలని సిఫార్సు చేస్తాను.

### నటి శ్రియా శరణ్

నటి శ్రియా శరణ్ బాదం పట్ల తన ప్రేమను పంచుకుంది. బాదం మంచి ఆరోగ్యానికి చిహ్నం. ఇది నాకు చిరుతిండి. నేను ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్తాను. శక్తివంతంగా ఉండటానికి, నా బరువును నిర్వహించడానికి బాదంని తింటాను.

### చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్

చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ వాటి చర్మ సంరక్షణ ప్రయోజనాలను ఎత్తి చూపారు. బాదంలో విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. బాదంను రోజూ తీసుకోవటం వల్ల చర్మ ఆకృతి మెరుగుపరుతుంది. అదేవిధంగా %ఖఎ% నష్టం నుండి రక్షిస్తుంది.

### నటి వాణి భోజన్

దక్షిణ భారత నటి వాణి భోజన్ వేడుకలలో బాదంను ఖచ్చితంగా చేర్చుతానని చెప్పారు. నేను ఆరోగ్యకరమైన ట్రీట్‌లను తయారు చేయడం ద్వారా వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా చేయాలని నమ్ముతున్నాను. బాదం రుచికరమైనది, కరకరలాడేది, దాదాపు దేనితోనైనా బాగా కలిసిపోతుంది. నాకు ఇష్టమైన డెజర్ట్‌లలో ఒకటి చాక్లెట్, బాదం మిల్క్. ఇది రుచికరమైనది, పోషకమైనది కూడా.

ఆయుర్వేద నిపుణుడు మధుమిత కృష్ణన్ వాటి సంపూర్ణ ప్రయోజనాలను వివరిస్తూ ఇలా అన్నారు. ఆయుర్వేదం ఎల్లప్పుడూ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాదంను వాడాలని చెప్పింది. ఇవి చర్మపు మెరుపును పెంచుతాయి. జీవశక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి ఆలోచనాత్మకమైన బహుమతిగా నిలుస్తాయి. న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని సమర్థిస్తున్నట్టు తెలిపారు. నేను ఎల్లప్పుడూ నా క్లయింట్‌లకు బాదం వంటి సహజమైన ఆహారాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిస్తాను. ICMR-NIN డైటరీ మార్గదర్శకాలు కూడా మంచి ఆరోగ్యం కోసం పోషకమైన రోజువారీ చిరుతిండిగా బాదంను గుర్తించాయి. ఈ వాలెంటైన్స్ డేలో సాధారణ బహుమతులకు మించి.. కాలిఫోర్నియా బాదం యొక్క క్యూరేటెడ్ బాక్స్‌ను ఎంచుకోండి. వాటి సంతృప్తికరమైన కరకరలాడే, సమృద్ధిగా ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీ ప్రత్యేకమైన వారికి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి వాటిని అర్థవంతమైన మార్గంగా నిలుపుతాయి.

# పొద్దున్నే ఖాళీ కడుపుతో వీటిని తిన్నారో.. కైలాసానికి టికెట్ కన్ఫార్మ్ అయిపోద్ది!

ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు అంటున్నారు. ఎందుకంటే ఇవి శరీరానికి తీవ్రహాని కలిగిస్తాయి. సాధారణంగా ఉదయం నిద్ర లేవగానే చాలా మందికి టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా సాధారణం. కానీ వీటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలలో టానిన్లు, కెఫిన్ వంటి పదార్థాలు ఉంటాయి. అవి కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతాయి. ఇది వాపు, అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తాయి. కొంతమందికి ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల వికారం, తలనొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇది టీ లేదా కాఫీ తాగే వారికే కాదు, కొంతమంది ఉదయం నిద్రలేవగానే స్వీట్లు వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారాలు తినకూడదో? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

### పరగడుపున స్వీట్లు తింటే ఏమవుతుంది?

సాధారణంగా చాక్లెట్, తీపి స్నాక్స్ ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది. ఈ రకమైన పదార్థాల వినియోగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దీనివల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రమాదకరం. అంతేకాకుండా, ఖాళీ కడుపుతో చక్కెర తీసుకోవడం వల్ల కూడా బరువు పెరుగుతారు.

### పెరుగు తినడానికి ఉత్తమ సమయం ఏది?

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఖాళీ కడుపుతో పెరుగు తినకూడదు. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. దీనివల్ల కడుపులో ఆమ్లాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కడుపులో మంటను కూడా కలిగిస్తుంది. భోజనం తర్వాత లేదా రాత్రి పడుకునే ముందు పెరుగు తీసుకోవడం మంచిది.సాధారణంగా, ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్స్ తీసుకోకూడదు. ఇవి కడుపులోని ఆమ్లంతో కలిసిపోయి కడుపు పొరను దెబ్బతీస్తాయి. దీనివల్ల అల్సర్లు, రక్తస్రావం వంటి సమస్యలు వస్తాయి. డాక్టర్ సూచించినట్లయితే కొన్ని ప్రత్యేక ట్యాబ్లెట్స్ మాత్రమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. కానీ సాధారణంగా ఆహారం తిన్న తర్వాతే ట్యాబ్లెట్స్ తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినకూడదు అరటిపండ్లలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండ్లు తింటే, రక్తంలో మెగ్నీషియం స్థాయి అకస్మాత్తుగా పెరుగుతుంది. దీని వల్ల గుండె దెబ్బతింటుంది. ఉదయం కాకుండా మధ్యాహ్నం భోజనం తర్వాత లేదా సాయంత్రం వేళ అరటిపండ్లు తినడం మంచిది.

### ఖాళీ కడుపుతో టమోటాలు తినడం మంచిది కాదు

టమోటాలను ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో టానిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కడుపులో స్రవించే ఆమ్లంతో కలిసిపోయి నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, వంటల్లో వీటిని ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారం తినొద్దు ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారాలు తినడం వల్ల కడుపులో మంట, అల్సర్లు వస్తాయి. కారంగా ఉండే ఆహారాలలో ఉండే క్యాప్సైసిన్ కడుపు పొరను చికాకుపెడుతుంది. దీనివల్ల కడుపులో నొప్పి, మంట వస్తుంది.

### శీతల పానీయాలు తాగొద్దు

ఖాళీ కడుపుతో కూల్ డ్రింక్స్ తాగడం వల్ల కడుపులో గ్యాస్ సమస్యలు వస్తాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల కడుపులో



ఉబ్బరం, నొప్పి వస్తుంది.
ఈ కారణాలన్నింటి దృష్ట్యా ఉదయం వేళ ఆరోగ్యకరమైన ఆహారం తినడం చాలా ముఖ్యం. కాబట్టి ఇడ్లీ, దోస, పొంగల్ వంటి తేలిక పాటి ఆహారాలు తినడం ఆరోగ్యానికి మంచిది.

## నియోజకవర్గంలో అంబరాన్ని అంటిన

# గొట్టిపాటి లక్ష్మి పుట్టినరోజు వేడుకలు





**దర్శి (ప్రశ్న న్యూస్)** సింగరకొండ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి - కడియాల లలిత్ సాగర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదములు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ముండ్లమూరు మండలం వేంపాడు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో డాక్టర్ లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని డాక్టర్ లక్ష్మీ ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు నాయకుల సహకారం దేవుని ఆశీస్సులు ఉన్నాయని డాక్టర్ లక్ష్మి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. జన్మదినం సందర్భంగా ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయని జన్మజన్మల దర్శి ప్రజల రుణం తీర్చుకుంటానని డాక్టర్ లక్ష్మి ప్రజలకు హామీ ఇచ్చారు. జన్మదిన వేడుకలు దర్శి ప్రజలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆ దేవుడు దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చాలని ఆకాంక్షించారు. దర్శి లో డాక్టర్ లక్ష్మీ ప్రయాణం ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జన్మదిన శుభ సందర్భంగా కలిసి కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తుంది. ఊరూరా లక్ష్మికి స్వాగతం పలుకుతూ జన్మదిన వేడుకలకు అపూర్వంగా సన్నాహాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నేతలు అందరూ హాజరయ్యారుఅనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ నారపుశెట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు నాయకుల కోలహాలాల మధ్య డాక్టర్ లక్ష్మి బర్తడేన వేడుకలు ఘనంగా జరుపుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావు.




పరకాల(ప్రశ్న న్యూస్) పరకాల నియోజకవర్గం పరకాల పట్టణానికి చెందిన పల్నాటి ప్రభావతి సత్యనారాయణ రిటైర్డ్ టీచర్ కూతురు అక్షిత దీపక్ రాయి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ మాజీ పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి కుక్కల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లీలాద్రి క్షేత్ర శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్పల్లి ( ప్రశ్న న్యూస్)** శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ శ్రీ లీలాద్రిక్షేత్ర శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆలయ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, ఎస్.యాదగిరి, ఏడుకొండలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళి మంత్రి గుమ్మడి సంధ్యారాణి



సాలూరు (ప్రశ్న న్యూస్)ఆర్మీ జవాన్ మురళి నాయక్ వీర మరణం పొందిన వార్త రాష్ట్ర ప్రజలను తీవ్రంగా కలిచివేసింది. దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన ఆయన త్యాగం దేశమంతా గర్వపడేలా చేసింది. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆర్మీ జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ, మురళి నాయక్ వంటి వీర సిపాయిలు దేశం గర్వించదగిన వారని, దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించడం గొప్ప త్యాగమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ జవాన్ కుటుంబానికి అండగా నిలుస్తుంది. మురళి నాయక్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం" అని మంత్రి తెలిపారు.

## స్వర్గీయ పెరుక సత్తయ్య జ్ఞాపకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నార్థులకు అన్నదానం

**- గత 323 రోజులుగా అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం**






**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** ప్రసిద్ధ శైవపుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వర్గీయ పెరుక సత్తయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నార్థులకు,యాచకులకు, భక్తులకు 200 మందికి పైగా అన్నదాన సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి-రాజేష్ దంపతులు మాట్లాడుతూ గత 323 రోజులుగా నిర్విరామంగా నిర్వహిస్తున్న అన్నదాన సేవా కార్యక్రమాలను శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు (భాను ఏజెన్సీస్), సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల-పూర్ణిమ-పవన్ దంపతులు, కొండ కనుకయ్య-కళావతి దంపతులు,మల్కాపురం ప్రశాంత్-మమత దంపతులు, గంగపురం భరద్వాజ్ (సూరజ్ టైలర్), కూరగాయల షాంప్రాయ్ మౌర్య,తదితర దాతల సహకారంతో నిత్యాన్నదాన సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని,"సంస్థ తరపున నిర్వహించే సేవా కార్యక్రమాలకు మీరు అందించగలిగిన సహాయం ఎంతో విలువైంది. సహాయం అందించాలనుకునేవారు ట్రస్ట్ నెంబర్ "8919376459"ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివంగత పెరుక సత్తయ్య కుటుంబ సభ్యులు,ట్రస్ట్ నిర్వహకులు తోట లహరి-రాజేష్,ట్రస్ట్ సభ్యులు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## భర్తతో గొడవ..

# ఇంట్లో నుంచి వెళ్లిపోయిన భార్య



కాచిగూడ, మే 11 : భర్తతో గొడవ పడి భార్య అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై హెచ్. నరేష్ వివరాల ప్రకారం కాచిగూడ హుర్రస్ పెంట ప్రాంతానికి చెందిన రాఘవేంద్ర భార్య బాల త్రిపుర సుందరి(24) భర్తతో గొడవపడింది. ఈ క్రమంలో తీవ్ర మస్తాపానికి గురైన ఆవిడ.. ఈనెల 9వ తేదీన ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయింది. చుట్టుపక్కల ప్రాంతాలు, స్నేహితులు, కుటుంబీకుల ఇళ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించక పోవడంతో భర్త రాఘవేంద్ర కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## కరాచీ బేకరి పేరును తొలగించండి..

# బీజేపీ కార్యకర్తల డిమాండ్




రంగారెడ్డి : పహల్గాం ఉగ్రదాడికి, భారత్‌పై పాకిస్తాన్ దాడులకు నిరసనగా ఆదివారం శంషాబాద్‌లోని కరాచీ బేకరీ ముందు బీజేపీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. బీజేపీ కార్యకర్తలు జాతీయ జెండాలను ప్రదర్శించి నిరసనకు దిగారు. పాకిస్తాన్‌కు, కరాచీ బేకరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇండియన్ ఆర్మీని ప్రశంసించారు. ఈ క్రమంలో కొంత మంది బీజేపీ కార్యకర్తలు కరాచీ బేకరీ బోర్డును కర్రలతో ధ్వంసం చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఉద్రిక్తతలకు తావివ్వకుండా చర్యలు తీసుకున్నారు. బేకరి పేరు మార్చాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని కరాచీ బేకరీ అవుట్‌లెట్‌లలో కూడా ఇలాంటి నిరసనలు జరిగాయి.

## కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం.. స్నేహితురాలిని తోసేయడంతో మృతి



లక్నో: కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 6న సాయంత్రం వేళ నోయిడాకు చెందిన ఇద్దరు యువతులను ముగ్గురు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి లక్నోకు కారులో బయలుదేరారు. కాగా, ఆ వ్యక్తులు మార్గమధ్యలో మద్యం కొనుగోలు చేసి కారులో సేవించారు. కదులుతున్న కారులో యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. ఒక యువతి ప్రతిఘటించడంతో కదుతులున్న కారు నుంచి బయటకు తోసేశారు. దీంతో మీరట్ జిల్లాలోని ప్రాంతంలో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మరణించింది. మరోవైపు కదులుతున్న కారులో మరో యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఖుర్జా ప్రాంతంలో ఆమె తప్పించుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు వెంటనే స్పందించారు. అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై కారును అడ్డుకున్నారు. అందులో ఉన్న వ్యక్తులు కాల్పులకు ప్రయత్నించగా పోలీసులు ప్రతికాల్పులు జరిపారు.కాగా, ఎన్‌కౌంటర్‌లో కాళ్లకు గాయమైన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్‌కు చెందిన గౌరవ్‌గా వారిని గుర్తించారు. రెండు పిస్టళ్లు, లైవ్, ఖాళీ కార్ట్రిడ్జ్‌లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటున్నారా..?

# ఎన్ని అనర్థాలు కలుగుతాయంటే..?



ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి బియ్యమే ప్రధాన ఆహారంగా ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఆసియా దేశాల వారు బియ్యాన్ని అధికంగా తింటారు. అయితే బియ్యం పేరు చెబితే అందరికీ తెల్లగా పాలిష్ చేయబడిన బియ్యమే గుర్తుకు వస్తాయి. చాలా మంది బియ్యం తెల్లగా ఉంటే కానీ తినరు. బియ్యాన్ని యంత్రాల్లో అనేక మార్లు పాలిష్ చేసి మీద ఉండే పొట్టు చాలా వరకు పోయేలా చేస్తారు. దీంతో బియ్యం తెల్లగా మారి మెరుస్తుంది. అయితే వాస్తవానికి ఇలా పాలిష్ చేయబడిన బియ్యాన్ని తినడం మంచిది కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పూర్వ కాలంలో చాలా మంది దంపుడు బియ్యాన్నే తినేవారు. కానీ దాని స్థానంలో పాలిష్ బియ్యం వచ్చి చేరింది. ఇది అనేక దుష్పరిణామాలను కలిగిస్తుందని వారు అంటున్నారు. పాలిష్ చేయబడిన బియ్యంలో ఫైబర్ ఉండదు. బియ్యంపై పొట్టును పూర్తిగా తొలగిస్తారు. కనుక ఫైబర్ కూడా పొట్టుతోపాటే పోతుంది. అలాంటి బియ్యాన్ని తింటే మనకు ఫైబర్ అసలు లభించదు. దీంతో పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటే జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా తిన్న అన్నం సరిగ్గా జీర్ణం కాదు. మలబద్దకం ఏర్పడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను కలగజేస్తుంది. జీర్ణాశయం ఎల్లప్పుడూ నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. పొట్టలో అసౌకర్యం కూడా ఏర్పడుతుంది. పాలిష్ చేయబడిన బియ్యంలో బి విటమిన్లు ఉండవు. అనేక బి విటమిన్లతోపాటు ఐరన్, మెగ్నిషియం, జింక్ వంటి మినరల్స్‌ను కూడా కోల్పోతాం. అలాగే పాలిష్ చేయబడిన బియ్యంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండవు. బియ్యాన్ని పాలిష్ చేయడం వల్ల పొట్టులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లను కూడా కోల్పోతాము.

పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటే అనేక పోషకాలు లభించవు. కనుక పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా విటమిన్ బి1, బి3లతోపాటు ఐరన్, జింక్ లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. దీని వల్ల రోగ నిరోధక శక్తి సైతం తగ్గుతుంది. వ్యాధులు వచ్చే అవకాశం పెరుగుతుంది. కాబట్టి పాలిష్ చేయబడిన బియ్యం పరోక్షంగా రోగాలకు కారణమవుతుందని ఈ విషయం ద్వారా స్పష్టమవుతుంది. పాలిష్ చేయబడిన బియ్యం డయాబెటిస్ ఉన్నవారికి అసలు ఏమాత్రం మంచిది కాదు. ఈ బియ్యం గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ అధికంగా ఉంటుంది. దీన్ని అన్నంగా చేసి తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. ఇది మధుమేహం ఉన్నవారికి కీడు చేస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు పాలిష్ చేయబడిన బియ్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. పాలిష్ చేయబడిన బియ్యాన్ని తింటే అధికంగా బరువు పెరుగుతారు. ఫైబర్ ఉండదు కనుక తిన్న అన్నం మొత్తం మన శరీరంలో కొవ్వుగా మారుతుంది. దీంతో బరువు పెరిగి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది గుండె జబ్బులకు కూడా దారి తీస్తుంది. పాలిష్ చేయబడిన బియ్యంలో ఆర్సెనిక్ స్థాయిలు అధికంగా ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఇలాంటి బియ్యాన్ని తింటే శరీరంలో టాక్సిన్లు చేరుతాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను కలగజేస్తుంది. కనుక పాలిష్ చేయబడిన బియ్యాన్ని అసలు తినకూడదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యం కోసం బ్రౌన్ రైస్‌ను తినాలి. లేదా సింగిల్ పాలిష్ రైస్‌ను కూడా తినవచ్చు. దీంతో అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

## గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల పోస్టర్ ను ఆవిష్కరించిన : మంత్రి ఎన్ఎండీ ఫరూక్



**నంద్యాల ( ప్రశ్న న్యూస్)** పట్టణ ఎన్జీవో కాలనీ నందుగల గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎస్.ఎస్.సి 2025 నందు 597 మార్కులతో స్టేట్ లెవెల్ టాపర్ గా నిలిచిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ స్టేట్ లెవెల్ లో 597 మార్కులతో పాటు 590 మార్కులకు పైగా 6 మంది విద్యార్థులు సాధించడం విశేషమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంత్రి విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి సన్మానించారు.

## గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల పోస్టర్‌ను ఆవిష్కరించిన : మంత్రి ఎన్ఎండీ ఫరూక్



**నంద్యాల ( ప్రశ్న న్యూస్)** పట్టణ ఎన్జీవో కాలనీ నందుగల గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎస్.ఎస్.సి 2025 నందు 597 మార్కులతో స్టేట్ లెవెల్ టాపర్ గా నిలిచిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ స్టేట్ లెవెల్ లో 597 మార్కులతో పాటు 590 మార్కులకు పైగా 6 మంది విద్యార్థులు సాధించడం విశేషమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంత్రి విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి సన్మానించారు.

## రైల్వే,బస్ స్టేషన్లో ముమ్మరంగా తనిఖీలు: ఎస్పీ మహేశ్వర రెడ్డి




**శ్రీకాకుళం( ప్రశ్నన్యూస్ )** జిల్లాలో జిల్లా వ్యాప్తంగా రైల్వే,బస్ స్టేషన్లో ఆదివారం సాయంత్రం ముమ్మరంగా తనిఖీలు చేపట్టడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. దేశ సరిహద్దులో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు మేరకు ఆదివారం, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్యకాలంలో ఆకస్మికంగా శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమైన పట్టణ కేంద్రాలలో రైల్వే,బస్ స్టేషన్లు,రహదారి మార్గాలలో ఈ తనిఖీలు జిల్లా పోలీసులు నిర్వహించారు అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా గంజాయి వంటి మత్తు పదార్థాలు అక్రమ రవాణా నియంత్రణ,పేలుడు పదార్థాలు గుర్తింపు, సంఘ విద్రోహ శక్తులు అడ్డుకట్టు కొత్త,అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పదమైన వ్యక్తులు,ప్రయాణికులు వివరాల సేకరణ, రికార్డులు ను క్షుణ్ణంగా పరిశీలించి, రైల్వే,బస్ స్టేషన్లో ప్రతి ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వారు యొక్క రవాణా గల కారణాలు, ప్రయాణ బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీలను ఎస్పి ఆదేశాల మేరకు అన్ని సబ్ డివిజనల్ లో డిఎస్పీ స్థాయి పోలీస్ అధికారులు పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఎస్సై పోలీసు సిబ్బందితో సమన్వయంతో తనిఖీలను నిర్వహించారు.తనిఖీలు ముమ్మరం చేసి, ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా,అనుమానస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ముందుస్తు భద్రత చర్యలలో భాగంగా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.

## తల్లిదండ్రులకు ఘనమైన ప్రతిష్ట ఘనమైన నివాళి

- ఫలానా తల్లిదండ్రుల పిల్లలం అని చెప్పుకునే స్థాయి నుంచి
- తల్లిదండ్రులే మా పిల్లలు అని చెప్పుకునే స్థాయికి ఎదిగిన



**ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్)** ఫెర్రీ లోని ఓ కుటుంబం తమ తల్లిదండ్రులకు దేవాలయాన్ని నిర్మించి ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ చేసారు. ఫెర్రీ లోని తోట వెంకటనారాయణ, వెంకట సుబ్బమ్మ ల 12 మంది కుమారులు, కుమార్తె అందరూ కలసి మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ తల్లిదండ్రు ల విగ్రహాలను తమ నివాసం ఎదుటే బంధుమిత్రుల సమక్షంలో పండగ వాతావరణం లో ప్రతిష్టించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఈ స్థాయికి తీసుకువచ్చిన తల్లిదండ్రుల రుణం జీవితంలో తీర్చుకోలేనిదని, అలాగే ప్రతిరోజు మా తల్లిదండ్రుల విగ్రహాలను చూసిన వెంటనే వారు మాకు నేర్పిన మంచి నడవడికను, మా ఎదుగుదల కోసం వారు చేసిన కృషిని గుర్తుకు తెచ్చుకునే విధంగా మా నివాసాల ఎదుటగానే వారి విగ్రహాలు ప్రతిష్టించామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు భోజనాలు ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, అప్పారావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, సత్యనారాయణ, నరసింహారావు, రమేష్, వెంకటకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేల సాధన కై సమ్మెను జయప్రదం చేయండి.ఏఐటీయూసీ




**నంద్యాల (ప్రశ్న న్యూస్)** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కలంలో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నేడు లేబర్ కోడ్స్ గా మార్చి పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని లేబర్ కోడ్స్ రద్దుచేసి, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 12వ పిఆర్సి అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల నిర్వహిస్తున్నటువంటి మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు. స్థానిక స్వామి రెడ్డి భవన్ లో ఏఐటీయూసీ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పీ. సుంకయ్య పాల్గొని మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను చట్టాలను తుంగలో తొక్కుతున్నాడని, దేశంలో కార్మికుల శ్రమతో సంపాదించిన దేశ ఆర్థిక సంపదను కార్పొరేట్లకు బానిసలుగా చేస్తున్నాడని వారు విమర్శించారు.. దేశానికి వెన్నెముకగా ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని తన రాజకీయ ఆర్థిక మిత్రులైన ఆదాని అంబానీలకు కట్టబెడుతూ ప్రవేట్ పరం చేస్తున్నాడని ఇలాంటి వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని వారన్నారు.. దేశంలో కోట్లాది మంది అసంఘటితరంగ కార్మికులు, స్కీమ్ కార్మికులు కనీస వేతనాలకు దూరంగా కష్టపడి శ్రమ చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో సంక్షేమ పతకాలు ప్రజలకు అందించడంలో కీలక పోలిక పోషిస్తున్నారని అలాంటి వారికి వేతనాలు పెంచడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.. తక్షణమే నెలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఆశ అంగన్వాడీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ఆటో హమాలీ భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు పాటుపడాలన్నారు.. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎం. రమేష్ బాబు ది. బాలకృష్ణ ప్రసాదు,భాస్కర్, అబ్బాస్, శ్రీనివాసులు, కుళాయి స్వామి, వెదవతి తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి అన్నదానం

### - అన్నపూర్ణ సేవా సంస్థ నిర్వాహకులు : తోట లహరి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలంలోని విలీన గ్రామమైన కోనాయిపెల్లి కి చెందిన 13వ వార్డు నివాసి దుర్గం లాలయ్య ఆదివారం పరమపదించారు. అంత్యక్రియల అనంతరం వారి కుటుంబానికి భోజనం పంపించమని గడ్డమీది పర్శరాములు అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ ట్రస్ట్ నిర్వాహకులకు ఫోన్ చేసి కోరారు. వెంటనే స్పందించిన సంస్థ నిర్వాహకులు తోట లహరి నాయకత్వంలో వారి కుటుంబానికి సకాలంలో ఉచిత భోజనం పంపించారు. ఈ సందర్భంగా తోట లహరి మాట్లాడుతూ, "వేములవాడ పట్టణంలో దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే, వారి కుటుంబానికి ఉచిత భోజనం అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. సంబంధిత వ్యక్తులు లేదా స్థానికులు ట్రస్ట్ నెంబర్ 8919376459కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చు" అన్నారు.ఈ నేపథ్యంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు, ప్రజలు అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న పలు సామాజిక కార్యక్రమాలపై నిర్వాహకులను అభినందించి, ఇదే స్ఫూర్తితో ముమ్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## ఆప్కాబ్ చైర్మన్ గా నియమితులైన గన్ని వీరాంజనేయులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు( ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులును ఆప్కాబ్ చైర్మన్ గా నియమించడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే వ్యవహరించిన గన్ని వీరాంజనేయులు గత ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని భావించగా, కూటమి పొత్తులో భాగంగా ఉంగుటూరు సీటు త్యాగం చేసినందుకు ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా అధినాయకత్వం సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులుకు కీలక పదవి ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చిందని ఎంపీ పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తనతో పాటు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన గన్ని వీరాంజనేయులు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని ఎంపీ స్పష్టం చేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన గన్ని వీరాంజనేయులుకు పదవుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత లభించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆప్కాబ్ చైర్మన్ గా నియమితులైన గన్ని వీరాంజనేయులుకు ఆదివారం సాయంత్రం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను విజయవాడ ఎక్స్ ప్రెస్ రైళ్ళను తక్షణమే పునర్దించాలి. సిపిఐ

- నంద్యాల, రేణిగుంట డెమో రైలును సరైన సమయానికి చేరుకునేలా మార్పులు చేయాలి



**నంద్యాల(ప్రశ్న న్యూస్)** జిల్లాలో కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను ఎక్స్ప్రెస్ రైలను తక్షణమే పునర్దించాలని. నంద్యాల- రేణిగుంట.డెమో రైలును సరైన సమయానికి చేరుకునేలా మార్పు చేయాలని కోరుతూ రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి. ఎన్.ఎం.డి. ఫారూక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు. జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. ఏఐకే ఎస్ జిల్లా కార్యదర్శి జి సోమన్న. తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు మాట్లాడుతూ. రాయలసీమ నిరంతరం కరువు కాటకాలతో అత్యంత వెనుకబడిన జిల్లాలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని కర్నూల్ నుండి నేటి రాజధాని విజయవాడ కోస్తా ప్రాంతాలకు సౌకర్యంగా ఉండేవిధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దు చేయడం ద్వారా 4 సంవత్సరాలు గడిచిన తిరిగి పునర్దించకపోవడంతో ప్రతినిత్యం విధులు నిర్వహించే ఉద్యోగులు చిరు వ్యాపారాలు వ్యాపారస్తులు చదువుకునే విద్యార్థులు చిరు ఉద్యోగాలు చేసుకునే యువకులు రైతులు వ్యవసాయ కూలీలు పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేనందున ప్రజల సౌకర్యం ఈ కింది రైలు తక్షణమే ప్రవర్తించి ప్రజలకు సౌకర్యం కలిగించాలని తెలిపారు హుబ్లీ విజయవాడ రైల్ నెంబర్17329. విజయవాడ హుబ్లి రైలు నెంబర్17330. బెంగళూరు కంటోన్మెంట్ విజయవాడ. నెంబర్56504. విజయవాడ బెంగళూరు కటోన్మెంట్ రైలు నెంబరు 56503. ప్యాసింజర్ రైలు పాత సమయానికే కొనసాగించాలని గుంతకల్లు కర్నూల్ రైలును కర్నూలు గుంతకల్ ప్యాసింజర్లు పునర్ దించి పాత సమయానికే నడపాలని గుంటూరు నంద్యాల తిరుపతి 17261/17262 రైలును చిత్తూరు వరకు పొడిగించాలని.నంద్యాల నుండి వయా డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూలు వరకు నడుస్తున్న రైలు నెంబర్77210 ను అనంతపురం వరకు పొడిగించాలని పూర్వ రాజధాని కర్నూలు నుండి మచిలీపట్నం రైలు నెంబర్07068. మచిలీపట్నం నుండి కర్నూలుకు రైలు నెంబర్07067 ఎక్స్ప్రెస్ రైలు పొందించాలని. పూర్వ రాజధాని కర్నూల్ నగరం నుండి కాకినాడ కాకినాడ నుండి కర్నూల్ నగరంకు ఎక్స్ప్రెస్ తక్షణమే పునర్ధించి ప్రస్తుతం నడుస్తున్న మహబూబ్నగర్ విశాఖపట్నం రైలు నెంబర్ 12862. విశాఖపట్నం మహబూబ్నగర్ రైల్ నెంబర్12861 ఎక్స్ప్రెస్ రైలు డోన్ వరకు పొడిగించాలని హుబ్లీ నర్సాపూర్ ఎక్స్ప్రెస్ రైల్17226. నర్సాపురం హుబ్లి ఎక్స్ప్రెస్ రైలు నెంబర్ 17225 ను పారిశ్రామిక పట్టణం బేతంచెర్లల్లో హాల్ట్ ఏర్పాటు చేయాలని. విశాఖపట్నం తిరుపతి కడప. 18522/18521. రైలును నంద్యాల జిల్లా కేంద్రం వరకు కొనసాగించాలని. పాణ్యం రైల్వే స్టేషన్ బనగానెపల్లె రోడ్డులో రైల్వే గేటును తొలగించి ఫైబర్ బ్రిడ్జి నిర్మించాలని.డోన్ రైల్వే జంక్షన్ లో అన్ని ప్లాట్ఫారం లను కలుపుతూ వృద్ధులు దివ్యాంగులకు ప్రయాణ సౌకర్యం కోసం లిఫ్ట్ ను రూపేన్ ఏర్పాటు చేసి రైల్వే ప్రయాణంలో వృద్ధు లకు జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను పునర్దించాలని ఔరంగాబాద్ గుంటూరు ఔరంగాబాద్ 17254/17255 రైళ్లను బుగ్గాన్ పల్లి సిమెంట్ నగర్ హాల్ట్ ఏర్పాటు చేయాలని. అన్ని డెమో రైళ్లలో టాయిలెట్ సౌకర్యం ఉండే విధంగా ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు . డిమాండ్ చేశారు.

## సాకిగెడ్డను సాకండి : మన్యం జిల్లా కాంగ్రెస్ నాయకులు.

- చెత్తాచెదారంతో నిండిపోయిన వంతెన తూములు
- శిథిలావస్థకు చేరిన యాప్రాన్లకు మరమ్మత్తులు చేపట్టాలి



**పార్వతీపురం (ప్రశ్నన్యూస్)** మండలంలోని సాకిగెడ్డ బాగోగులు చూడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు పార్వతీపురం మండలంలోని పుట్టూరు-లచ్చిరాజుపేట గ్రామాల మధ్య గల సాకి గెడ్డను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాకిగెడ్డ నుండి వచ్చే నీరు ప్రవహించే వంతెన తూముల మొత్తం చెట్లు తుప్పలు, చెత్త చెదారంతో నిండిపోయాయన్నారు. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. వర్షా కాలానికి ముందే సాకిగెడ్డ లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలన్నారు. అలాగే తూముల అడ్డుకున్న చెత్తాచెదారాన్ని, చెట్లు తుప్పలను తొలగించాలన్నారు. ప్రతి ఏటా సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన గెడ్డ వచ్చినప్పుడు నీరు ప్రవహించేందుకు తూముల వద్ద చెట్లు చెత్త అడ్డుగా ఉండటం వలన నీరు ప్రవహించేందుకు అవకాశం లేకపోవడంతో నీరు రోడ్డు పైకి వస్తాందన్నారు . దానివలన సుమారు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. అలాగే పంట పొలాలు నీట మునుగుతున్నాయన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గెడ్డ ఉధృతంగా వచ్చేటప్పుడు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయన్నారు. కాబట్టి వర్షాలు రాకముందే మండలంలోని పుట్టూరు లచ్చిరాజుపేట గ్రామాల మధ్య ఉన్న సాకిగెడ్డ వద్ద నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా, ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వంతెన క్రింద నుండి దిగువకు నీరు ప్రవహించే యాప్రాన్లు శిథిలావస్థకు చేరాయన్నారు. వేసవిలోనే యాప్రాన్లకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జంగిల్ క్లియరెన్స్ చేపట్టి స్టోన్ రివట్మెంటు కట్టాలన్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు, పాలకులు స్పందించి సాకిగెడ్డను సాకాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా కూటమి పాలన

## - మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి.

**అంబేద్కర్ కోనసీమ(ప్రశ్న న్యూస్)** పలివెల వాడపాలెం అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. కొత్తపేట మండలం పలివెల పెద్దపేటగ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలసి మంత్రి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అంబేద్కర్ జీవితం వివక్షతో మొదలైనప్పటికీ ఆయన పట్టుదలతో శ్రమించి ఉన్నత స్థానాలను అధిరోహించారన్నారు. న్యాయవాదిగా, మంత్రిగా ,రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా పనిచేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ మహిళలు వెనుకబడిన తరగతులు ఎస్సీ, ఎస్టీల హక్కుల కోసం పోరాడారన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ల ఫలితంగానే సమాజంలో వెనుకబడిన తరగతుల వారు ఉన్నత స్థాయిలకు చేరారన్నారు. ప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించి, అవకాశాలు ఇస్తున్నప్పటికీ చాలామంది ఇంకా చదువులు పూర్తి చేయలేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాజంలో వివక్షను ఎదుర్కొంటూ ఎటువంటి సదుపాయాలు లేని పరిస్థితుల్లో కూడా అంబేద్కర్ విదేశాలు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి గర్వకారణంగా నిలిచారన్నారు. నేటి యువత కూడా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయిలను చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువులతోపాటు ఉద్యోగాలు ఉపాధి సంపాదించడం కూడా ముఖ్యమన్నారు. అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా ప్రజలకు సులభతరంగా సేవలు అందిస్తున్నామన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమం గ్రామాల అభివృద్ధికి



కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పి 4 ద్వారా సమాజంలో పేదరికం లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.



## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో శ్రద్ధా కపూర్.!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది (2026) సమ్మర్ కానుకగా.. జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది.ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెకండ్ ఆఫ్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

మరోవైపు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచేలా రూపొందించాలని పట్టుదలగా ఉన్నారు. అందుకే, స్క్రిప్ట్ విషయంలో ఆయన చాలా సమయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన చిత్రాలన్నింటిలోకి 'డ్రాగన్' అత్యుత్తమంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.

# నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్



మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బద్మాషులు'. శంకర్ చేగూరి దర్శకుడు. బి.బాలకృష్ణ, సీ.రామశంకర్ నిర్మించారు. చిత్రీకరణ పూర్తయింది. జూన్ 6న ప్రేక్షకుల ముందుకురానుంది. దీపా ఆర్ట్స్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాయి.తెలంగాణ గ్రామం నేపథ్యంలో నడిచే కథ ఇదని, పాత్రలన్నీ సహజంగా ఉంటాయని, రెండు గంటలు నాన్‌స్టాప్‌గా నవ్విస్తుందని దర్శకుడు తెలిపారు. ఈ సినిమా ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని, ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా ఈ సినిమా తీశామని నిర్మాత పేర్కొన్నారు.

# విజయ్ సేతుపతి

## 'ఏస్' ట్రైలర్ విడుదల




తమిళ కథానాయకుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏస్ 'ఒరు నల్ల నాల్ పాత్తు సొల్రేన్' చిత్రంతో విజయ్‌తో కలిసి పనిచేసిన ఆరుముగకుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. 'ఏస్' చిత్రంలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా, యోగి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. 7%జం% ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ నిర్మిస్తుంది. ఈ చిత్రం మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంతో రుక్మిణి వసంత్ తమిళంలో అరంగేట్రం చేస్తోంది. అలాగే, యోగి బాబు కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. దివ్య పిళ్లై, బబ్లూ పృథ్వీరాజ్, బి.ఎస్. అవినాష్, ముత్తు కుమార్, రాజ్ కుమార్, డెనెస్ కుమార్, ఆల్విన్ మార్టిన్, ప్రిస్సిల్లా నాయర్, జాస్పర్ సుపయ్య, కార్తీక్ జై, నాగులన్ మరియు జహ్రినారిస్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'ష్ .. !' (ఆహా) సిరీస్ రివ్యూ!



తమిళంలో 'ష్ .. !' టైటిల్ తో .. రొమాంటిక్ టచ్ తో ఒక ఆంథాలజీ సిరీస్ ను రూపొందించారు. నాలుగు కథలతో కూడిన ఈ సిరీస్, తెలుగు అనువాదంగా 'ఆహా'లో అందుబాటులోకి వచ్చింది. ఒక్కో ఎపిసోడ్ కి ఒక్కో డైరెక్టర్ పనిచేశారు. లవ్ .. సెక్స్ .. ఎమోషన్స్ ప్రధానంగా సాగే ఈ కథలు ఎంతవరకూ అలరించాయనేది చూద్దాం. 'తరంగిణి' అనే టీచర్ ఒక సంప్రదాయబద్ధమైన ఫ్యామిలీ నుంచి వస్తుంది. స్కూల్ లో సైన్స్ టీచర్ గా ఆమెకి చాలా మంచిపేరు ఉంటుంది. అయితే మారుతున్న కాలానికి తగినట్టుగా, పిల్లలకు 'సెక్స్ ఎడ్యుకేషన్' అవసరమని మేనేజ్ మెంట్ భావిస్తుంది. ఆ సబ్జెక్ట్ ను గురించి చెప్పమని తరంగిణితో అంటారు. ఈ విషయమై ఆమె ఆలోచన చేస్తూ ఉండగానే ఒక సంఘటన జరుగుతుంది. అదేమిటి? అనేది కథ.

**ఇక రెండో కథలో ..** ఆర్మీకి సంబంధించిన ఒక ఆపరేషన్ కోసం వెళ్లిన సెల్వరాజ్, ఎంతకాలమైనా తిరిగిరాడు. అతని కోసం భార్య చాలా కాలం పాటు ఎదురుచూస్తుంది. తిరిగిరాని భర్త కోసం ఎదురుచూస్తూ కాలాన్ని వృథా చేయడం కరెక్టు కాదని సన్నిహితులు సలహా ఇస్తారు. అప్పుడు ఆమె ఏం చేస్తుంది? ఫలితంగా ఏం జరుగుతుంది? అనేది కథ.

**మూడో కథలో ..** శక్తి అనే యువకుడు ఐఏఎస్ కి ప్రిపేర్ అవుతూ ఉంటాడు. అనుకున్నది సాధించడం కోసం అతను చాలా కష్టపడుతూ ఉంటాడు. కొన్ని కారణాల వలన 'శిల్ప' అనే దూరపు బంధువుల అమ్మాయి అతనికి వండిపెడుతూ ఉండిపోవలసి వస్తుంది. ఓ పది రోజులలో ఆమె పెళ్లి జరగబోతోంది. ఈ లోగా వాళ్లిద్దరి మధ్య ఏం జరుగుతుంది? ఎలాంటి సన్నివేశాలు చోటుచేసుకుంటాయి? అనేది కథ.

**నాలుగో కథలో ..** 6 ఏళ్ల తరువాత అర్జున్ – మీరా ఓ బార్ లో కలుసుకుంటారు. తాము ప్రేమించుకున్న రోజులను గురించి మాట్లాడుకుంటారు. తన వైవాహిక జీవితం అసంతృప్తిగా సాగుతుందని అతనితో ఆమె చెబుతుంది. అప్పుడు అతను ఏమంటాడు? ఆ తరువాత జరిగేదేమిటి? అనే అంశాలతో ఈ కథ నడుస్తుంది.

**విశ్లేషణ:** టీనేజ్ మొదలు .. వైవాహిక జీవితంలో కొంతదూరం ప్రయాణం చేసిన దంపతుల వరకూ ఈ కథలలో మనకి కనిపిస్తారు. స్త్రీ పురుషుల మధ్య 'సెక్స్' పాత్ర అనే అంశాన్ని ప్రధానంగా చేసుకుని కథలను అల్లుకున్నారు. ఈ కథల్లోనే లవ్.. రొమాన్స్ .. ఎమోషన్స్ ను చూపించాలని భావించారు. కానీ ఆ విషయంపై గట్టి కసరత్తు చేయలేకపోయారు. ఈ సిరీస్ లోని నాలుగు కథలు కూడా సున్నితమైన భావోద్వేగాలతో ఆవిష్కరించాలని దర్శకుడు అనుకున్నాడు. ఆయా పాత్రల మధ్య ఫీల్ ను వర్కౌట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ ఫీల్ కోసం కేటాయించిన సమయం సాగతీతలా అనిపిస్తూ అసహనానికి గురించి చేస్తుంది. ఒకటి రెండు కథలలో ట్విస్టులు ఉన్నాయి. కాకపోతే కథలలో బలం లేకపోవడం వలన వాటిని గురించి ఆడియన్స్ పట్టించుకునే పరిస్థితి కనిపించదు.

**పనితీరు:** తేలికపాటి కథలను తీసుకుని .. పలచని సన్నివేశాలు రాసుకోవడం వలన, ఏ ఎపిసోడ్ కూడా ఆడియన్స్ కి అంతగా కనెక్ట్ కాదు. ఈ టైటిల్ .. కంటెంట్ కలర్ చూసి ఇది లస్ట్ స్టోరీస్ తరహా కంటెంట్ కావొచ్చని అనుకొనేవారు ఉండొచ్చు. కానీ ఆ కాన్సెప్ట్ కీ .. కంటెంట్ కి ఇది చాలా దూరంలో కనిపిస్తుంది. ఆర్టిస్టులంతా పాత్రపరిధిలో నటించారు. ఈ నాలుగు కథలకు వాలి మోహన్ దాస్ .. పృథ్వీ ఆదిత్య .. కార్తికేయన్ .. హరీశ్ దర్శకత్వం వహించారు. అలాగే ఒక్కో కథకు ఒకరు చొప్పున నలుగురు కెమెరామెన్లు పనిచేశారు. ఏ కథను పట్టుకున్నా పెద్ద గొప్పగా అయితే అనిపించదు. సుందరమూర్తి నేపథ్య సంగీతం .. సత్యనారాయణన్ ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి.

**ముగింపు:** జీవితంలో సెక్స్ అనే అంశానికి గల ప్రాధాన్యతను ప్రధానంగా చేసుకుని కథలు అల్లుకున్నారు. అయితే అందుకు దారితీసే పరిస్థితులను ఇంట్రెస్టింగ్ గా చెప్పలేకపోయారు. లవ్ .. రొమాన్స్ .. ఎమోషన్స్ కి సంబంధించిన అంశాలను పట్టించుకోకపోవడం, దృష్టి పెట్టిన ప్రధానమైన అంశంలో విషయం లేకపోవడం వలన ఈ సిరీస్ నిరాశపరుస్తుంది.

## మృణాల్‌తో ప్రేమాయణం.. పెళ్లి వార్తలపై స్పందించిన సుమంత్



ఈ మధ్య సోషల్ మీడియాలో సెలబ్రిటీలకి సంబంధించి వస్తున్న వార్తలలో నిజాలు ఉండడం లేదు. కొందరు కావాలని గాసిప్ క్రియేట్ చేసి అభిమానులని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ మధ్య హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో సుమంత్ చాలా క్లోజ్‌గా ఉన్న ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అయింది. దీంతో వారిద్దరు ప్రేమలో ఉన్నారని త్వరలో పెళ్లి చేసుకుంటారనే ప్రచారం కూడా జరిగింది. దీనిపై సుమంత్ గానీ, మృణాల్ కాని వారి సన్నిహితులు గానీ స్పందించకపోవడంతో రూమర్లు మరింత పెరిగాయి. అయితే తాజాగా దీనిపై సుమంత్ క్లారిటీ ఇచ్చేశాడు. కొద్దిరోజులుగా జరుగుతోన్న ప్రచారం అంతా ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. ఆ ఫోటో సీతారామం మూవీ అప్పటిదని , దాన్ని ఇప్పుడు వైరల్ చేస్తూ పెళ్లి అంటూ పుకార్లు పుట్టిస్తున్నారని అన్నారు. సీతారామం తర్వాత ఇద్దరం కలుసుకున్నదీ లేదని కూడా సుమంత్ స్పష్టం చేశారు. ఇక పెళ్లి చేసుకోవాలన్న ఆలోచన ఏ మాత్రం లేదని కూడా తేల్చి చెప్పారు. ఇలా ఉండటమే తనకు ఇష్టమని అన్నారు. రొటీన్ లైఫ్ అస్సలు బోర్ కొట్టదని, రోజు ఐదు గంటలు సినిమాలు లేదా ఓటీటీలో బిజీగా ఉంటానని, ఆ తర్వాత జిమ్ చేయడంతో పాటు స్పోర్ట్స్ ఆడతానంటూ తెలియజేశాడు సుమంత్. దాని వలన పెళ్లి అనే ఆలోచన ఏ మాత్రం రాదని పేర్కొన్నారు. సుమంత్ ఇచ్చిన క్లారిటీ చూస్తే.. ఇక లైఫ్‌లో పెళ్లి చేసుకోవాలన్న ఆలోచనే లేదన్నట్లుగా కనిపిస్తుంది. సుమంత్‌కు గతంలోనే వివాహం కాగా, ఆ తర్వాత పలు కారణాల వలన విడాకులు తీసుకున్నారు. ఇక అప్పటి నుండి సుమంత్ సోలోగానే ఉంటున్నారు. ఇక సుమంత్ నటించిన అనగనగా చిత్రం ఓటీటీలో మే 15న స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న సుమంత్ తన పెళ్లి గురించి వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చారు. అక్కినేని నాగేశ్వరరావు పెద్దకూతురు సత్యవతి, అల్లుడు యార్లగడ్డ సురేంద్ర దంపతుల కుమారుడే సుమంత్. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'ప్రేమకథ' సినిమాతో హీరోగా తెలుగు తెరకి పరిచయం అయ్యాడు. ఆ తర్వాత ఆయన సత్యం, గోదావరి, గోల్కొండ హైస్కూల్, మళ్ళీ రావా వంటి క్లాసిక్స్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకి దగ్గరయ్యాడు. ఈ మధ్య సుమంత్ చేస్తున్న చిత్రాలు పెద్దగా హిట్ కావడం లేదు. సుమంత్ హీరోగా నటించిన 'అనగనగా' మూవీ మే 8న ఓటీటీలో నేరుగా రిలీజ్ కావాల్సి ఉండగా%౫% మే 15కి వాయిదా పడింది.

## శైలేష్‌తో కామెడీ సినిమా చేస్తా!

'దేశంలో పరిస్థితి సెన్సిటివ్‌గా ఉంది కదా.. ఇలాంటి సమయంలో సినిమా సెలబ్రేషన్స్ చేయడం కరక్టేనా.. అనే చర్చ మా మధ్య జరిగింది. ఓవైపు శత్రువులు మన దేశంలో సృష్టించిన రక్తపాతానికి, సరిహద్దుల్లో మన సైనికులు సరైన సమాధానం చెబుతున్నారు. తాము చేసిన దుశ్చర్య వల్ల ఇండియాలో ఒకచోట సెలబ్రేషన్స్ క్యాన్సిల్ అయ్యాయి.. అనే సాటిస్ఫాక్షన్ కూడా శత్రువులకు మేం ఇవ్వదలచుకోలేదు. అందుకే ఈ సెలబ్రేషన్స్ చేస్తున్నాం' అని నాని అన్నారుఆయన కథానాయకుడిగా శైలేష్ కొలను దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'హిట్: %ఱ్త్రవ 3తీస ఝంవ%'. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. ఈ నెల 1న సినిమా విడుదలైంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్‌లో నాని మాట్లాడారు. ఇంకా చెబుతూ 'ఒక క్రైమ్ థ్రిల్లర్‌ని ఒక బిగ్ మాస్ కమర్షియల్ సినిమాగా సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది. ఈ సందర్భంగా ఈ సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నాను.దర్శకుడు శైలేష్‌తో వర్క్ చేయడం ఫన్‌గా ఉంటుంది. తను చాలా కూల్. అద్భుతమైన కామెడీ టైమింగ్ కూడా తనలో ఉంది. తనతో నేను చేయబోయే నెక్ట్స్ సినిమా కామెడీ ఎంటర్టైనర్ అవ్వాలని కోరుకుంటున్నా. అలాగే 'హిట్ 2' సందడి థియేటర్లలో కంటిన్యూ కావాలని ఆశిస్తున్నా.' అని పేర్కొన్నారు నాని. ఇంకా శైలేష్ కొలను, అడివి శేషు, శ్రీనిధి శెట్టి, ప్రొడ్యూసర్ దీప్తి, పావని, శ్రీనాథ్ మాగంటి, అమిత్, ప్రొడక్షన్ డిజైనర్ నాగేంద్ర కూడా మాట్లాడారు.

## హలో చైర్మన్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన తంగిరాల సౌమ్య



నందిగామ(ప్రశ్న న్యూస్)పట్టణం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో ఏర్పాటుచేసిన "హలో చైర్మన్ " కార్యక్రమంలో భాగంగా నందిగామ నుండి మధిర వైపు వెళ్ళు రోడ్డులో భారీగా కొబ్బరి బోండాలు, చెత్త రాశులుగా పోయడం వలన ద్విచక్ర వాహనదారులు బాటసారులు దుర్వాసన భరించలేక పోతున్నాము అని మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి దృష్టికి తీసుకు రాగానే తక్షణమే స్పందించిన చైర్ పర్సన్ ఈరోజు ఉదయం దగ్గరుండి దానిని ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ఎవరైనా అనధికారికంగా ఇక్కడ చెత్త వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రబీ రెండో పంటకు నీరు అందించడం ఒక చరిత్ర

### - మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి



**నెల్లూరు(ప్రశ్న న్యూస్)** సంతపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆనం ఆత్మకూరు నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా రైతాంగానికి గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల ద్వారా రెండో పంటకు సాగునీరు విడుదల చేయడం చరిత్రలో మొదటిసారని అన్నారు. గతంలో ఏనాడు నాన్ డెల్టా కు నీళ్లు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సహకారం, కృష్ణా జలాలు, పెన్నా పరీవాహక ప్రాంతంలో సమృద్ధి నీరు, సోమశిల, కండలేరు లలో మిగులు జలాలు, సక్రమ నీటి నిర్వహణ సామర్థ్యంతో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు నీటి విడుదల సాధ్యమైందన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో అత్యధికంగా 1 లక్షా 80 వేల ఎకరాలకు ఇవ్వడమే జరిగిందని, రెండో పంటకు ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం ఇదే తొలిసారన్నారు. ఇంత పెద్ద ఎత్తున నీరందించడం పేద మధ్య తరగతి రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెరిగిన పెన్నా ఆయకట్టు ననుసరించి పెన్నా డెల్టా లోని 2 లక్షల ఎకరాలకు 22 టీఎంసీల నీరు, అలాగే నాన్ డెల్టా లోని 4 కాలువలు ద్వారా లక్షా 64 వేల ఎకరాలకు 16 టి యం సి ల నీటిని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీలు నీటిని నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలలోని 36 వేల ఎకరాలకు, అలాగే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు తదితర నియోజకవర్గాలలోని 1లక్షా 24 వేల ఎకరాలు మొత్తం కలిపి ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఎకరాలకు రెండో పంటకు సాగునీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇదే విధమైన స్ఫూర్తితో మహానాడు కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం నుండి అన్ని స్థాయిల కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రజల రక్షణ, భద్రతకే కార్డన్ అండ్ సెర్చ్ఆపరేషన్

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్.



**విజయనగరం (ప్రశ్న న్యూస్)** ప్రజల రక్షణ, భద్రత, నేరాలు, అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలోని వై.ఎస్.ఆర్.నగర్ లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ మే 11, వేకువ జామున నిర్వహించి, ఒకేసారి 3070 ఇండ్లల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించినట్లుగా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ విజయనగరం పట్టణం విస్తరించడం, ఇతర ప్రాంతాల నుండి బ్రతకు తెరువుకు కోసం క్రొత్త వ్యక్తులు వచ్చి, పట్టణ శివార్లలో నివాసం ఏర్పాటు చేసుకోవడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగేందుకు అవకాశం ఉండడం. అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ఈ ఆపరేషన్ నిర్వహించేందుకుగాను 12మంది సీఐలు, 32మంది ఎస్ఐలతోసహా, 400మంది పోలీసు సిబ్బందితో వైఎస్ఆర్ నగర్ లోని 3070 ఇండ్లల్లో సోదాలు నిర్వహించామన్నారు. వైఎస్ఆర్ నగర్లోని 3070 ఇండ్లను 14బ్లాకులుగా విభజించి, ఒక్కొక్క బ్లాకుకు ఇద్దరు ఎస్ఐ స్థాయి అధికారులు, ఇతర పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా 28 సెర్చ్ బృందాలనుఏర్పాటు చేసి, వారిని పర్యవేక్షించేందుకు సిఐ స్థాయి అధికారులను నియమించామన్నారు. ప్రతీ బృందంలోను మహిళాపోలీసులు, మహిళా పోలీసు అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 3070 ఇండ్లలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచిత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరాలతోతనిఖీలు చేసామన్నారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషనులో ఎటువంటి నిషేదిత వస్తువులు, గంజాయి, నాటుసారా వంటివి లభ్యం కాలేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ "కార్టన్ అండ్ సెర్చ్" ఆపరేషన్లో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, సిఐలు టి.శ్రీనివాసరావు,ఎస్.శ్రీనివాస్, బి.లక్ష్మణరావు, సిహెచ్.సూరి నాయుడు, కే.దుర్గా ప్రసాద్, జి.రామకృష్ణ, బి.శ్రీనివాసరావు, ఎల్.అప్పల నాయుడు, సిహెచ్. షణ్ముఖరావు, వి.నారాయణ మూర్తి, బి.లలిత, 32మంది ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ఎస్టీఎఫ్, బాంబ్, డాగ్ స్వాడ్, డ్రోన్ బృందాలు పాల్గొన్నాయి.

## కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాంకి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



మైలవరం (ప్రశ్న న్యూస్) కృష్ణా డీసీసీబీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ని, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రత్యేకంగా కలిశారు. జగ్గయ్యపేటలోని రఘురాం నివాసంలో ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కల్సి వెళ్లి రఘురాం కి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మైలవరం నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు కృష్ణప్రసాదు వెల్లడించారు. రఘురాం కి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, కొండపల్లి బొమ్మను బహుకరించారు. టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మవారిని దర్శించుకున్న మేయర్ కుటుంబ సభ్యులు



**అనకాపల్లి(ప్రశ్న న్యూస్)** లోకమాత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనకాపల్లి లోని కొలువైన శ్రీ శ్రీ నూకాలమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పండితులు, పూజారులు నగర మేయర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అనకాపల్లిలో కొలువైన నూకాలమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నామని, అమ్మవారి ఆశీస్సులు విశాఖ నగర ప్రజలపై కలిగి, నిత్యం ప్రజలను కాపాడాలని అలాగే విశాఖ నగరాభివృద్ధికి అనుగ్రహాన్ని ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మేయర్ తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ బి. సూర్యకుమారి, ఎన్. భాస్కరరావు, ఆలయ ఈఓ రాంబాబు, అమ్మవారి ఆలయ చైర్మన్ పి.గొల్లబాబు, గవర కార్పోరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌ను కలిసిన విశాఖ నగర మేయర్



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ను విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా నర్సీపట్నంలోని స్పీకర్ స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ విశాఖపట్నం నగర అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై విలువైన సూచనలను మేయర్ కు సూచించారు. విశాఖ నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలకు, సంక్షేమ కార్యక్రమాలకు, నగర అభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలని, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తగిన సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని మేయర్ కు ఆయన తెలిపారు.అదేవిధంగా ప్రజాప్రతినిధులు అధికారులు మధ్య సమన్వయంతో సాధారణ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాటిలో ప్రజా అభిప్రాయాలను ఆహ్వానించి పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని, ఈ సమావేశాలు నగర పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా చేయాలని మేయర్ కు ఆయన సూచించారు. ఈ సందర్భంగా విశాఖ నగర అభివృద్ధి కి సూచనలు, సలహాలు అందించి మంచి పాలనతోపాటు విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని మేయర్ స్పీకర్ ను అభ్యర్థించారు.

## బెస్ట్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్న పున్నంచందర్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్ల బెస్ట్ సైకాలజిస్ట్ అవార్డ్ - 2025 ను హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ త్రిపురాణ వెంకటరత్నం చేతుల మీదుగా అందుకున్నారు. మానసిక ఆరోగ్యంపై అంకితభావంతో పని చేస్తూ, అనేక మంది వ్యక్తులకు జీవిత మార్గదర్శకత్వం, ఆత్మహత్యల నివారణకు కృషి చేసినందుకు గాను ఈ పురస్కారం ప్రదానం చేయబడింది. ఈ అవార్డు ప్రముఖ సంస్థ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ వారు వార్షికంగా దేశవ్యాప్తంగా విశిష్ట సేవలందించిన మానసిక నిపుణులకు అందించే ప్రతిష్ఠాత్మక పురస్కారం అని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొతుకూరి రామ్ చందర్ తెలిపారు. సైకాలజిస్ట్ పున్నంచందర్ గత పదిహేను ఏండ్లుగా పలు మానసిక సమస్యల పరిష్కారానికి నూతన పద్ధతులను వినియోగిస్తూ, వ్యక్తిగత కౌన్సిలింగ్, వర్క్షాపులు మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా అనేకమందికి స్ఫూర్తిగా నిలిచారు అని తెలిపారు.ఈ సందర్భంలో సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు ఎంతో గొప్ప గౌరవం, మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. మానసిక ఆరోగ్యంపై సమాజంలో అవగాహన పెంచడానికి నా సేవలు కొనసాగిస్తాని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోత్కూరు రామచందర్, సైకాలజిస్టులు పాల్గొన్నారు.పున్నంచందర్ కు అవార్డ్ రావడం పట్ల సైకాలజిస్ట్ లు వై.ఆంజనేయులు, ఏ.ఈశ్వర్, శ్రీనివాస్, అయ్యప్ప రాము, తిరుమల పలువురు అభినందించారు.

## ప్రజాసేవ, పార్టీ సేవ చేసే అవకాశం కల్పించండి

### - మంత్రి శ్రీధర్ బాబుకు సీనియర్ కాంగ్రెస్ నేత కిషన్ జీ వినతి..



**మంథని( ప్రశ్న న్యూస్)** మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు ప్రేరణతో కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాల క్రితం చేరి కార్యకర్తగా పనిచేస్తున్న తనకు ప్రజాసేవ, పార్టీ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాళేశ్వరం ఆదివారం వినతి పత్రం సమర్పించినట్లు సీనియర్ కాంగ్రెస్ నేత గోటికారి కిషన్ జీ తెలిపారు. బీసీ నేతగా గత 40 ఏళ్లుగా బీసీలను పార్టీలోకి తీసుకురావడానికి కృషి చేసినట్లు తెలిపారు. పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను తన వంతుగా విజయవంతం చేసిన అన్నారు. తన వయసును పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీలో జిల్లా లేదా రాష్ట్ర స్థాయి పదవులను చేపట్టడానికి అవకాశం కల్పిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తానని వెల్లడించారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.

## మరుపురానివీ .. మరువలేనివీ...మధుర క్షణాలు

### - విద్యోదయ హై స్కూల్ ఎస్ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**గోదావరిఖని(ప్రశ్న న్యూస్)** గత 25 సంవత్సరాల క్రితం ఓ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు ఉదయం గోదావరిఖనిలో శ్రీమయి గ్రాండ్ హొటల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విద్యార్థులంతా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినా తిరుపతి సార్ మరియు జగన్ మోహన్ రెడ్డి తో పాటు మిగతా ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛంతో స్వాగతిస్తూ సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.. 26 సంవత్సరాల క్రితం 1990-1999 సంవత్సర కాల సమయంలో గురువులు నేర్పిన పాఠాలతో ఈరోజు వాళ్ళు ఉన్నత శిఖరాలను చేరడానికి పాఠశాల ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలే తమ భవిష్యత్తుకు బాసటగా నిలిచాయని కొనియాడారు. విద్యార్థులంతా ఒకరినొకరు కలుసుకొని భావోద్వేగంతో గత జ్ఞాపకాలను ఆనాటి మధుర క్షణాలను నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో ఎవరికి వారు ఏ స్థాయిలో ఎదిగి ఉన్న స్నేహం అనే మాటకు వచ్చేసరికి మేమంతా సమానులమే అనే నినాదాన్ని చాటి చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇంకా ఇలాంటి ఆత్మీయ సమ్మేనాలను నిర్వహించుకుంటూ తమలో ఎవరికి ఏ కష్టం వచ్చినా.. ఏ సమస్య వచ్చినా.. ఒకరికొకరు తోడు నీడై నిలవాలని వారంతా కలిసి ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులకు శాలువాలతో సన్మానించి సత్కరించారు.తరువాత స్నేహితులంతా ఆట పాటలతో సరదాగా గడిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చదువుకున్న స్నేహితులు స్నేహితురాలు కోమిరినేని శ్రవణ్, సాకారం, కోమిరినేని శ్రీధర్, గుంటుకు రవి,జాబొజ్జ రాజేందర్, రాజకుమార్, లక్ష్మణ్,క్రాంతి,కుమార్,శంకర్,సతీష్,చంద్ర శేఖర్, తిరుపతి,పద్మ,రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్, అగ్రికల్చర్ ఫలితాలలో కరీంనగర్ నారాయణ విద్యార్థికి 173 వ ర్యాంక్

### - అభినందించిన ఏజీఎం తిరుపతి




**మంథని (ప్రశ్న న్యూస్)** ఎప్ సెట్ పరీక్ష ఫలితాల్లో బికరీంనగర్బి నారాయణ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. ఈరోజు ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ బినారాయణ జూనియర్ కళాశాలలోనిబి విద్యార్థిని విద్యార్థులు విజయ పరంపరను కొనసాగించారు. ఎప్ సెట్ అగ్రికల్చర్ ఫార్మా విభాగంలోబి 160 కు గాను 109 మార్కులతో ఎస్. సాయి చందు 173 ర్యాంకుతో జిల్లా మొదటి స్థానం సాధించాడు, 86 మార్కులతో డి ఆదిత్య 1304 ర్యాంకు సాధించాడు. 84 మార్కులతో కే సంజీవ్1604ర్యాంకు సాధించాడు, 78 మార్కులతో ఏ జగదీష్ 3520 ర్యాంకు సాధించాడు. 69 మార్కులతో వి కిషోర్7459 ర్యాంకు సాధించాడు. 65 మార్కులతో డి మీరా శ్రీ 10541 ర్యాంకు సాధించాడు. ఇవే కాక మరి కొన్ని ర్యాంకులతో ముందుకు దూసుకుపోతున్న నారాయణ జూనియర్ కాలేజ్ ఇట్టి కార్యాక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ కుంట రమేష్ రెడ్డి, ఏజీఎం తిరుపతి, వైస్ ప్రిన్సిపాల్ రవి, ఏవో ఏ.జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి అత్యుత్తమా ఫలితాలు సాధించినా విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందన్ని నారాయణ విద్య సంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు, కోర్ డీన్ ఎన్ నటరాజన్ గార్లు అభినందించారు.

## అత్యంత వైభవోపేతంగా శ్రీ భూనిలా సహిత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

### - స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన విప్ ఆది... ఆలయ ఈఓ వినోద్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల సందడి మధ్య,



మంగళవాయిద్యాల నినాదాలతో దేవతా కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ వినోద్ కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించారు. వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 'గత కొన్నేళ్లుగా స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటున్నాను. మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే రాజన్న ఆలయ విస్తరణకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి కావాలని స్వామివారిని ప్రార్థిస్తున్నా" అని తెలిపారు.


# తెలంగాణ రోజు రోజుకు తగ్గిపోతున్న అమ్మాయిల సంఖ్య

**ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అంటారు వారి రాకతో ఇల్లు కళకళలాడుతుంది. సంతోషంతో నిండిపోతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం నిజంగా ఆందోళన కలిగించే విషయం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోంది.? ఎందుకు ఆడపిల్లల సంఖ్య తగ్గుతోంది.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర హెూం శాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన ఒక నివేదిక తెలంగాణ రాష్ట్రం గురించి కొన్ని ఆందోళనకరమైన విషయాలను వెల్లడించింది. రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు జన్మించగా, 2021 నాటికి ఈ సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2021లో ప్రతి 1000 మంది అబ్బాయిలకు కేవలం 922 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు. ఇది నిజంగా కలవరపరిచే విషయం. మరోవైపు, తెలంగాణలో జననాల రేటు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతల్లోనే ఎక్కువగా ఉన్నట్లు ఈ నివేదిక తేల్చింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1,96,166 మంది పిల్లలు జన్మిస్తే, పట్టణ ప్రాంతాల్లో ఏకంగా 4,15,485 మంది జన్మించారు. అంటే, పట్టణాల్లో జననాల సంఖ్య గ్రామీణ ప్రాంతాల కంటే రెండింతలు ఎక్కువగా ఉంది. 2021లో మొత్తం పుట్టిన పిల్లల్లో 3.18 లక్షల మంది మగ శిశువులు ఉండగా, ఆడ శిశువుల సంఖ్య 2.93 లక్షలుగా నమోదైంది. ఇక మరణాల విషయానికి వస్తే 2021లో కోవిడ్ మహమ్మారి కారణంగా తెలంగాణలో మరణాల సంఖ్య 15.4శాతం పెరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1.08 లక్షల మంది మరణిస్తే, పట్టణ ప్రాంతాల్లో 1.26 లక్షల మంది చనిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 2021లో మొత్తం 2.34 లక్షల మంది మరణించగా, వారిలో పురుషులు 1.35 లక్షలు, మహిళలు 98 వేల మంది ఉన్నారు. నవజాత శిశువుల మరణాల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా శిశువులు మరణించడం గమనార్హం.మరణించిన వారి వయస్సుల ప్రకారం చూస్తే 2021లో మరణించిన 2.34 లక్షల మందిలో 76 శాతం మంది 55 ఏళ్లకు పైబడిన వారే ఉన్నారు. వివిధ వయస్సుల వారిలో మరణాల సంఖ్యను పరిశీలిస్తే, 35-44 ఏళ్ల మధ్య వయస్సు వారు 12 వేల మంది, 45-54 మధ్య వయస్సు వారు 22 వేల మంది, 55-64 మధ్య వయస్సున్న వారు 42 వేల మంది, 65-69 ఏళ్ల మధ్య వయస్సు వారు 85 వేల మంది, 70 ఏళ్లు పైబడిన వారిలో 51 వేల మంది మరణించారు. నవజాత శిశు మరణాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, పెద్దపల్లి జిల్లా రెండో స్థానంలో నిలిచింది. 2021లో తెలంగాణలో మొత్తం 6.11 లక్షల మంది పిల్లలు జన్మించగా, అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 95,666 మంది జన్మించారు. అతి తక్కువగా ములుగు జిల్లాలో కేవలం 3,868 మంది పిల్లలు మాత్రమే జన్మించారు. జననాల విషయంలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, వరంగల్ అర్బన్, నల్గొండ, ఖమ్మం జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# ప్రభుత్వ స్థలాల కబ్జాకోరుపై హైడ్రా ఉక్కు పాదం




**- తెలంగాణ ప్రజలలో ధైర్యం నింపుతున్న హైడ్రా**
**- హైడ్రాకు బలం బలగం.. అన్నీ రేవంత్ రెడ్డి**
**- అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న హైడ్రా**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి బలం, బలగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చి పెట్టారు.౦

హైడ్రాకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించిన రేవంత్ రెడ్డి దానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా సిబ్బందితో పాటు అన్ని రకాల వాహనాలను సమకూర్చారు. దీన్ని బట్టి హైడ్రాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత ప్రయారిటీ ఇస్తున్నారన్నది అర్థం చేసుకోవచ్చు. హైడ్రా కూల్చివేస్తుందని గగ్గోలు పెడుతున్న వారంతా ఆక్రమించుకున్న వారే. నాలాలు, చెరువులను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో హైదరాబాద్ నగరానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు శ్రీకారం చుట్టారు.

### ఎన్ని విమర్శలు వచ్చినా..

ఇందులో ధనికులు, పేదలు అన్నది తేడా లేకుండా హైడ్రాకూల్చివేతలను ప్రారంభించింది. ప్రారంభంలో హైడ్రా మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఎన్నో విమర్శలు వచ్చాయి. విపక్షాలు మాత్రమే కాదు. స్వపక్షం నుంచి కూడా హైడ్రా ఏర్పాటు తో పాలకవర్గం ఘాటైన విమర్శలు ఎదుర్కొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే హైడ్రాను వ్యతిరేకించారు. ఇక ఎటూ ప్రతిపక్షాలు కూడా సహజంగా హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే ఏర్పాటు చేసిందంటూ విమర్శలకు దిగింది. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా దానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల హైడ్రా పోలీస్ స్టేషన్ ను స్వయంగా ప్రారంభించి తనపై వచ్చే విమర్శలకు ఆయన చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. హైడ్రాకు తాను అండగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ గట్టిగా సిగ్నల్స్ పంపగలిగారు.

### నగరాన్ని కాపాడుకోవాలంటే.?

హైదరాబాద్ మరో బెంగళూరు, చెన్నై, ముంబయి నగరాలతో పోటీ పడకుండా ఉండాలంటే మనం కొన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నిజమే బెంగళూరు, చెన్నై, ముంబయి వంటి నగరాలు చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయి.

ఇకవేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. అలాగే హైదరాబాద్ లో 960 చెరువులు ఉండగా, ఇందులో 461 చెరువుల్లో ఆక్రమణలు చోటు చేసుకోవడంతో ముందు వాటిని తొలగించే ప్రయత్నం హైడ్రా చేస్తుంది. మరొక వైపు ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి సర్కార్ పరం చేయగలిగింది. దీనివల్ల ప్రభుత్వానికి లాభం చేకూర్చడమే కాకుండా హైదరాబాద్ నగర భవిష్యత్ కు కూడా హైడ్రా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక హైడ్రా జూలు విదిలిస్తుందని, వరసగా ఆక్రమణలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

# కేటీఆర్ రాకతో ఆ ఊరంతా ఆనందం



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలలో కేటీఆర్ అంటే వల్లమాలిన అభిమానం. మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ఊర్లు ఊర్లు కలిసి అనేక ఉద్యమ కార్యక్రమాలలో పాల్గొని తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఆనాటి సమైక్య పాలకులకు చాటి చెప్పారు. అప్పటి ఉద్యమ నాయకులు కేసిఆర్, కేటీఆర్ పాల్గొనే ప్రతి కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొంటూ గ్రామస్తుల లో భావజాల వ్యాప్తికి కృషి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పిస్తూ లబ్ధి పొందారు అనేకులు. పలు ప్రముఖ తెలుగు దినపత్రికలలో తెలంగాణలో ప్రజా ప్రయోజనార్థం ప్రభుత్వం చేపడుతున్న పథకాల పై ప్రజలను చైతన్యం చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వీరాభిమాని గానే కాకుండా%ొ% ప్రభుత్వ కార్యక్రమాల ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువకులు చేస్తున్న కృషి కేటీఆర్ ను ఆకర్షించింది. బీఆర్ఎస్ పార్టీ నాయకుడి ఇంటిలో జరిగిన ఓ కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు. అభిమానుల కోరిక మేరకు సెల్ఫీలు దిగారు. పార్టీ కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సాగు చేస్తున్న పంటలపై గ్రామ ప్రజల నుంచి వివరాలు సేకరించారు. పలువురు అభిమానులు గ్రూప్ ఫోటో దిగారు. దీంతో ఆ గ్రామాలలో ఆనందం వెల్లువెత్తింది. కేటీఆర్ తమ

**దేశ భద్రత కోసం 10 శాటిలైట్లు**

# నిరంతరం పనిచేస్తున్నాయి

**- ఇస్రో ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు**



**అగర్తల (ప్రశ్న న్యూస్)** దేశ పౌరుల భద్రత, సురక్షతో పాటు వ్యూహాత్మక ప్రయోజనాల పరిరక్షణ కోసం పది అత్యంత కీలకమైన ఉపగ్రహాలు నిరంతరం నిఘా నేత్రాలుగా పనిచేస్తున్నాయని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. అగర్తలలో ఆదివారం జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (సీఏయూ) ఐదవ స్నాతకోత్సవంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉపగ్రహాలు దేశ భద్రతకు కవచంలా నిలుస్తున్నాయని ఆయన నొక్కిచెప్పారు. "దేశ భద్రతను కాపాడుకోవాలంటే, మనకున్న 7,000 కిలోమీటర్ల సువిశాల సముద్ర తీర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలి. అత్యాధునిక ఉపగ్రహ, డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం లేకపోతే అనేక వ్యూహాత్మక లక్ష్యాలను మనం చేరుకోలేం," అని నారాయణన్ స్పష్టం చేశారు. ఈ పది ఉపగ్రహాలు సరిహద్దు భద్రత, అంతర్గత భద్రత, సముద్ర జలాల పరిరక్షణ వంటి అంశాలపై నిరంతర సమాచారాన్ని అందిస్తాయని, తద్వారా సత్వర చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని ఆయన తెలిపారు. భద్రతాపరమైన అంశాలతో పాటు, ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, టెలీ-ఎడ్యుకేషన్, టెలీ-మెడిసిన్, వాతావరణ అంచనాలు, విపత్తుల సమయంలో నష్ట నివారణ వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే, నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ పలు ఘనతలు సాధించిందని, చంద్రయాన్-1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు. అమెరికాతో కలిసి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, అత్యాధునిక భూమిని చిత్రీకరించే ఉపగ్రహాన్ని నిర్మిస్తున్నామని, దీనిని భారత్ నుంచే ప్రయోగిస్తారని వెల్లడించారు. ఈ ప్రగతి దేశ భద్రత, పౌర సేవలకు మరింత ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

**ఎస్ సి ఏఫ్ సి చిట్ ఫండ్స్ పై**

# తప్పుడు ఆరోపణలు సరికాదు

**- మా సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకే తప్పుడు ఆరోపణలు**
**- చిట్టీ దారుడువి అసత్య ఆరోపణలు**
**- మా సంస్థ వల్ల ఎవరికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు**
**- చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రఘు రామారావు**

**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** ఎస్ సి ఎఫ్ సి చిట్ ఫండ్స్ పై కొందరు వ్యక్తులు పని కట్టుకొని తప్పుడు ప్రచార ప్రచారాలు చేస్తున్నారని, గత 35 సంవత్సరాలుగా ఎలాంటి అవకతవకలకు చోటు లేదని చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రఘు రామారావు అన్నారు. ఈ మధ్యకాలంలో గత నెల ఏప్రిల్ ఆరవ తారీకు కొన్ని మధ్యమాల్లో వచ్చిన ప్రచారాలను ఆయన ఖండించారు. తమ సంస్థ ప్రతిష్టను భంగం కలిగించేందుకే కొందరు వ్యక్తులు పని కట్టుకొని తప్పుడు చేస్తున్నారని, మా సంస్థలో ఎలాంటి అవకతవకలకు చోటు లేదని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. 1989 నుండి చిట్ ఫండ్స్ వ్యాపారంలో ఖ్యాతి గడించిన భారతీయ కంపెనీల చట్టం కింద నమోదు చేయబడిన రిజిస్టర్డ్ కంపెనీ అని తెలిపారు. చట్టబద్ధంగా వ్యాపారం చేసే పేరున్న కంపెనీ అని అన్నారు. పాల్వంచ చెందిన లక్ష్మీ నారాయణ . ఎస్ సి ఎఫ్ సి చిట్ గ్రూపులలో చేరడం జరిగిందని చిట్ సిరీస్ నంబర్లు: 1.%SLFST (3) టికెట్ నంబర్ 19 తో 50,00,000/- నెలకు 50 నెలల్లో చెల్లించాలి, రూ. 1,00,000/- నెలకు చెల్లించాలి, 2. SLF2TF (7) టికెట్ నంబర్:25 తో 25,00,000/- నెలకు 50 నెలల్లో చెల్లించాలి, రూ. 50,000/- నెలకు చెల్లించాలి, 3. SLF10T (1) టికెట్ నంబర్:3 తో 1,00,00,000/- నెలకు చెల్లించాలి, రూ. 2,00.000 నెలకు. లక్ష్మీనారాయణ కూడా Md తాజుద్దీన్ అనే చిట్ సిరీస్ నంబర్ SLF2TF (6) లో హామీదారుగా నిలిచారు. మరియు ఉమ్మడిగా అమలు చేశారు. తనతో పాటు ఇతరులతో పాటు ప్రామిసరీ నోట్ మరియు గ్యారెంటీ ఒప్పందం చేశారని తెలిపారు 3. చిట్ రిఫరెన్స్ నంబర్ SL-2TF (6) లో సబ్‌స్క్రైబర్ నెలవారీ వాయిదాలను చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యాడని, లక్ష్మీనారాయణ విజయవంతమైన బిడ్డర్ కూడా రిఫరెన్స్ నంబర్ SLF2TF(7) టికెట్ నంబర్ 25 బిడ్ మొత్తానికి రూ. 22,25,000/- లక్ష్మీనారాయణ సబ్‌స్క్రైబర్ Md తాజుద్దీన్ కి హామీదారుగా నిలిచారు. చిట్ రిఫరెన్స్ నంబర్ తాజుద్దీన్ SLF2TF(6) టికెట్ నంబర్ 2 సబ్‌స్క్రైబర్ చిట్ రిఫరెన్స్ నంబర్ తాజుద్దీన్ SLF2TF(6) టికెట్ నంబర్ రఘు రామారావు చెల్లించాల్సిన బిడ్‌మొత్తం నుండి రూ. 10,75,000/- మొత్తాన్ని తగ్గించాము.. చిట్ రిఫరెన్స్‌లో లక్ష్మీనారాయణ రిఫరెన్స్ నంబర్ SLF2TF (7) టికెట్ నంబర్ 25 మరియు ఆ మొత్తాన్ని Md తాజుద్దీన్ ఖాతాకు సర్దుబాటు చేశారు. చిట్ రిఫరెన్స్‌లో డిఫాల్ట్‌కు వ్యతిరేకంగా రూ. 7,82,120/- మొత్తాన్ని సర్దుబాటు చేశారు. టికెట్ నంబర్ 25 మరియు రూ. 3,67,880/- తో నంబర్లు 1.SLF2TF(7) chit రిఫరెన్స్ నంబర్ SLFST (3) టికెట్ నంబర్ 19 తో. ముందు చెప్పినట్లుగా లక్ష్మీనారాయణ కూడా చిట్ రిఫరెన్స్ నంబర్ SLF10T(1) లో చందాదారుడిగా చేరారు, టికెట్ నంబర్ 3 రూ. 1,00,00,000/- తో నెలకు రూ. 2,00,000 చొప్పున 50 నెలవారీ వాయిదాలలో చెల్లించాలి. లక్ష్మీనారాయణ జనవరి 2023 వరకు 7వ వాయిదా వరకు 7 నెలలకు మాత్రమే సబ్‌స్క్రిప్షన్ చెల్లించారు. ఈ 7 నెలలకు లక్ష్మీనారాయణ డిస్కౌంట్ తర్వాత రూ. 10, 50, 000/- మాత్రమే చెల్లించారు.జనవరి 2023 తర్వాత లక్ష్మీనారాయణ , మేనేజింగ్ డైరెక్టర్ కు నెలవారీ సభ్యత్వాలను చెల్లించడంలో విఫలమయ్యారు, తరువాత మేనేజింగ్ డైరెక్టర్ 30.07.2024న మీకు తొలగింపు నోటీసు జారీ చేశారు.మీరు 14.08.2024 వరకు గ్రేస్ పీరియడ్‌తో నెలవారీ సభ్యత్వాన్ని చెల్లించడానికి అనుమతిస్తున్నారు, అయినప్పటికీ లక్ష్మీనారాయణకు మేనేజింగ్ డైరెక్టర్ అందించిన అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమయ్యారని తెలిపారు. లక్ష్మీనారాయణ చిట్ రిఫరెన్స్ నంబర్ SLF10T (1)లోని నెలవారీ సభ్యత్వాలను క్లియర్ చేయడంలో విఫలమైనందున, టికెట్ నంబర్ 3తో మేనేజింగ్ డైరెక్టర్ చివరికి మీ సభ్యత్వాన్ని గ్రూప్ నుండి తొలగించడం జరిగిందన్నారు...దీన్ని సాకు గా తీసుకుని తను భార్య చిట్టి విషయం లో చనిపోయిందని తప్పుడు ఆరోపణలు చేసి చివరికి పత్రికల వారిని తప్పు దోవ పట్టించినట్లు తెలిసిందన్నారు... ఈ విషయం లో చిట్టీ యజమాని కి ఎలాంటి సంభందం లేదని అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ పై చిట్‌లోని సభ్యత్వం నుండి లక్ష్మీనారాయణ ని తొలగించినందున, మీరు మేనేజింగ్ డైరెక్టర్ కంపెనీకి చెల్లించాల్సిన కమిషన్‌ను తగ్గించిన తర్వాత రూ. 5,49, 500/-కి అర్హులు. లక్ష్మీనారాయణ అభ్యర్థన మేరకు మేనేజింగ్ డైరెక్టర్ మాత్రమే 04.10.2024 తేదీ RC నంబర్ 84828 ద్వారా చిట్ రిఫరెన్స్‌లో పైన పేర్కొన్న రూ. 5,49,500/- మొత్తాన్ని సర్దుబాటు చేశాడు. నంబర్ SLF5T(3) టికెట్ నంబర్ 19 ప్రకారం, లక్ష్మీనారాయణ తరువాతి నెలలకు సబ్‌స్క్రిప్షన్‌లు చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, మేనేజింగ్ డైరెక్టర్ వరుసగా 22/03/2025 మరియు 29/03/2025 తేదీలలో గ్యారెంటర్ నోటీసు మరియు లీగల్ నోటీసును లక్ష్మీనారాయణకు, గ్యారెంటర్లతో పాటు పంపారు. ఎస్ సి ఎఫ్ సి మేనేజింగ్ డైరెక్టర్ ,లక్ష్మీనారాయణ కు గడువు డిఫాల్ట్‌పై నోటీసులు జారీ చేసిన అనంతరం ఆరు నెలల తర్వాత లక్ష్మీనారాయణ భార్య ఆత్మహత్య మరణానికి చిట్ ఫండ్ యజమానిలే కారణమయ్యారని తప్పుడు ఆరోపణలు చేశారని అని ఆయన తెలిపారు . అదే సమయంలో నేను హైదరాబాదులో ఉన్నానని తెలిపారు.

ఈ విషయం ఇలా ఉండగా, లక్ష్మీనారాయణ కొత్తగూడెంలో 05.04.2025న ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి 18 మంది పత్రికా విలేకరుల సమక్షంలో ఎస్ సి ఎఫ్ సి మేనేజింగ్ డైరెక్టర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, రఘు రామారావు పేర్కొన్న పత్రాలపై లక్ష్మీనారాయణ సంతకాలను పొందారని, నా క్లయింట్ నిర్వహించిన వేలంలో పాల్గొనకుండానే మీరు నిరక్షరాస్యులు మరియు మోసపోయిన లక్ష్మీనారాయణ రూ. 25,00,000/- గ్రూపుకు చిట్‌లో చందాదారుడిని ప్రశంసించినట్లు ప్రకటించారని మరియు మోసపూరితంగా లక్ష్మీనారాయణసంతకాలను పొందారని మాధ్యమంలో ప్రచురించారని తెలిపారు. లక్ష్మీనారాయణ భార్య "నాగమల్లేశ్వరి"తో కలిసి రఘు రామారావు కార్యాలయానికి వెళ్లి, రఘు రామారావు మిమ్మల్ని మోసం చేయవద్దని అభ్యర్థించారని, రఘు రామారావు కనికరం చూపలేదని మరియు లక్ష్మీనారాయణ బెదిరించలేదని, మీడియా సమావేశంలో 18 మంది సమక్షంలో చెప్పారని పేర్కొన్నారు. రఘు రామారావు వేధించినందుకు మీ లక్ష్మీనారాయణ భార్య మాత్రమే గొంతు కోసి ఆత్మహత్య చేసుకుందని మీరు తప్పుడు ఆరోపణ చేశారని దీనిపై పూర్తిగా ఖండించారు. నిజాయితీ గా చేస్తున్న చిట్ వ్యాపారంపై బురద జల్లే ప్రయత్నం అని ఇది ప్రజలు నమ్మ వద్దన్నారు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588